RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 13 సెప్టెంబర్ 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:92

## బ్రిక్స్ వేదికగా మోదీ-జిన్‌పింగ్ భేటీ.. కలిసి ముందుకు సాగాలన్న చైనా అధ్యక్షుడు



**బ్రిక్స్ సదస్సు వేళ మోదీ, జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశం**
**భారత్, చైనా కలిసి నడవాలని పిలుపునిచ్చిన జిన్‌పింగ్**
**మోదీతో 21 సార్లు సమావేశమయ్యానన్న చైనా అధ్యక్షుడు**
**భారత్‌తో దీర్ఘకాలిక వ్యూహాత్మక ఒప్పందాలకు సిద్ధమని ప్రకటన**

న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్-2026 శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ శనివారం భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ద్వైపాక్షిక అంశాలపై ఈ సందర్భంగా వారు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఇరు నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సుమారు ఏడేళ్ల విరామం తర్వాత జిన్‌పింగ్ భారత్‌లో పర్యటిస్తుండటంతో ఈ భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సందర్భంగా షీ జిన్‌పింగ్ మాట్లాడుతూ, ప్రపంచంలోని రెండు అతిపెద్ద దేశాలైన భారత్, చైనాలు కలిసికట్టుగా సాగాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ వేగవంతమైన అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పరస్పర సహకారంతో, ఒకరి బలాల నుంచి మరొకరు నేర్చుకుంటూ పురోగమించాలని ఆయన సూచించారు. భారత్‌తో దీర్ఘకాలిక వ్యూహాత్మక ఒప్పందాలను కుదుర్చుకునేందుకు చైనా సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

బ్రిక్స్ సదస్సు ఆహ్వానం తన పుట్టినరోజు నాడే అందిందని జిన్‌పింగ్ గుర్తు చేసుకున్నారు. మోదీతో తాను ఇప్పటివరకు 21 సార్లు సమావేశమయ్యానని, తమ నాయకత్వంలో ఇరు దేశాల మధ్య సంబంధాలు స్థిరమైన దిశలో పయనిస్తున్నాయని ఆయన వివరించారు.

మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధంపై కూడా జిన్‌పింగ్ స్పందించారు. ఈ యుద్ధం వల్ల ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇది అంతర్జాతీయ సమాజ ప్రయోజనాలకు విఘాతమని అన్నారు. శాశ్వత, సమగ్ర కాల్పుల విరమణ దిశగా రాజకీయ పరిష్కారం కోసం అన్ని పక్షాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపనకు బ్రిక్స్ సభ్య దేశాలతో కలిసి చైనా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ, బ్రిక్స్ అధ్యక్ష హోదాలో భారత్‌కు అందించిన మద్దతు, సహకారానికి చైనాకు కృతజ్ఞతలు తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చించేందుకు ఈ సమావేశం ఒక చక్కని వేదికగా నిలిచిందని, చైనాతో పలు కీలక అంశాలను ప్రస్తావించినట్లు ఆయన వెల్లడించారు. బ్రిక్స్ సమ్మిట్ నేపథ్యంలో చైనా అందించిన మద్దతు, సహకారానికి జిన్‌పింగ్‌కు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. ద్వైపాక్షిక సహకారంపై చర్చించేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు.

వచ్చే ఏడాది బ్రిక్స్‌కు చైనా సారథ్యం బ్రిక్స్ కూటమికి 2027లో చైనా అధ్యక్షత వహించనుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని నిర్మించి భవిష్యత్ ప్రణాళికలు రచిస్తామని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ శనివారం ప్రకటించారు. వచ్చే ఏడాది జరగనున్న 19వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు కూడా చైనానే ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ విషయాన్ని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ 'ఎక్స్' వేదికగా ధ్రువీకరించారు. బ్రిక్స్ సహకారంలో మూడో స్వర్ణ దశాబ్దానికి నాంది పలుకుతామని జిన్‌పింగ్ పేర్కొన్నట్లు ఆమె తెలిపారు.

## తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్





హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి

హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గణేశ్ ఉత్సవాలు పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు.

శాసనసభ ఆవరణలోని మండలి సమావేశ మందిరంలో హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.

ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ మహమ్మద్ అజారుద్దీన్ ఎంపీ వేం నరేందర్ రెడ్డి , నగర ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ), హైడ్రా కమిషనర్లు, పోలీసు ఉన్నతాధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.

మిగతా 2 లో

## రాజీనామా చేయాల్సింది ఎవరు?

**రూపాయి జీతం తీసుకొని పేదలకోసం పనిచేస్తున్న నేను రాజీనామా చేయాలా?**
**రూ. 21 కోట్లు తీసుకొని అసెంబ్లీకి రాకుండా ఫార్మ్ హౌస్ లో ఉన్న కే.సీ.ఆర్. రాజీనామా చేయాలా?**
**అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్ రాజకీయాలా?**
**'పొంగులేటి.. పొంగు' అంటూ ఎందుకు భయపడుతున్నారు?**
**మాజీ మంత్రి హరీష్ రావు ను ప్రశ్నించిన మంత్రి పొంగులేటి**



హైదరాబాద్: 22ఏ భూముల అంశాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ ఆరోపణలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే.. అసత్య ప్రచారాలతో ప్రభుత్వాన్ని, తనను లక్ష్యంగా చేసుకోవడం ఎందుకని ప్రశ్నించారు.

"చీము, నెత్తురు, సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేయాలని నన్ను అడుగుతున్నారు. మరి ప్రజాధనంతో ఇన్నేళ్లు అధికారాన్ని అనుభవించి.. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన వారు రాజీనామా చేయాల్సింది కాదా?" అని మంత్రి నిలదీశారు.

తాను ప్రతి నెల ఒక్క రూపాయి జీతం మాత్రమే తీసుకుంటూ, పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. "ప్రజల కోసం పనిచేస్తున్న నన్ను రాజీనామా చేయమంటారా?" అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి 21 కోట్ల రూపాయలు పొంది అసెంబ్లీకి ప్రజలకు మొఖం చాటేసిన కే.సీ.ఆర్. రాజీనామా చేయాలా? అని హరీష్ రావును ప్రశించారు. అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్?

"అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్. ఇప్పుడు చేస్తున్నది కూడా అదే. మీ బ్లాక్‌మెయిల్‌కు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రభుత్వం ఇది కాదు" అని స్పష్టం చేశారు.

'పొంగులేటి.. పొంగు' అంటూ ఎందుకు భయపడుతున్నారు?

తన పేరును పదేపదే ప్రస్తావిస్తూ 'పొంగులేటి.. పొంగు' అంటూ ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై మంత్రి ఘాటుగా స్పందించారు.

"పొంగులేటి.. పొంగు అని ఎందుకు పదేపదే అంటున్నారు? ఎందుకు అంత భయం? శుభకార్యంలో పాలు పొంగితే శుభం. కానీ గోదావరి, కృష్ణా నదులు ఉగ్రరూపంలో పొంగితే ఆ పొంగులో మీరే కాదు.. మీ పార్టీ కూడా నామరూపాలు లేకుండా పోతుంది" అని వ్యాఖ్యానించారు.

కే.సీ.ఆర్. క్రింద పోర్లడినా మరోసారి ముఖ్యమంత్రి కాలేరని ఆనాడు ఖమ్మం సభలో నేను చెప్పినట్లుగానే వచ్చే ఎన్నికల్లో కూడా ఈ సభలో కుర్చేనిది కూడా ఇందిరమ్మ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ వినాయక భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త

సెప్టెంబర్ 14 నుంచి 24 వరకు జేబీఎస్, ఎంజీబీఎస్ మీదుగా ఖైరతాబాద్, బాలాపూర్ గణేష్ మండపాల దర్శనానికి ప్రత్యేక బస్సులు వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలోని ప్రసిద్ధ ఖైరతాబాద్ మహా గణపతి, బాలాపూర్ గణేష్ మండపాలను దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) భారీ స్థాయిలో ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రకటించింది. ఈ ప్రత్యేక బస్సులు సెప్టెంబర్ 14వ తేదీ సోమవారం నుండి సెప్టెంబర్ 24వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని టీజీఎస్ ఆర్టీసీ వీసీ & ఎండీ శ్రీ వై. నాగిరెడ్డి వెల్లడించారు.

నగరంలోని ప్రధాన బస్ స్టేషన్లయిన జేబీఎస్ (జేబీఎస్) మరియు ఎంజీబీఎస్ (MGBS) మీదుగా సాగే ఈ రవాణా సౌకర్యాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక బస్సులు జేబీఎస్ నుండి ప్రారంభమై ప్యాట్నీ, బాటా, బోట్ క్లబ్, ట్యాంక్ బండ్, ఐమాక్స్, ఖైరతాబాద్, లక్డీకాపూల్, గాంధీ భవన్, అఫ్జల్‌గంజ్, సీబీఎస్/ఎంజీబీఎస్, విమెన్స్ కాలేజ్, జి.గార్డెన్, గవర్నమెంట్ ప్రెస్, ఐ.ఎస్. సదన్, పిసల్‌బండ, మిధాని టి.షిప్, బాలాపూర్ ఎక్స్ రోడ్, శివాజీ చౌక్ మీదుగా బాలాపూర్ గణేష్ మండపానికి చేరుకుంటాయి.

భక్తుల రద్దీకి అనుగుణంగా జేబీఎస్ వద్ద ఉదయం 6:00 గంటలకు మొదటి సర్వీస్ ప్రారంభమై రాత్రి 21:55 గంటల వరకు ప్రతి 40 నుండి 50 నిమిషాల వ్యవధితో నిరంతరాయంగా బస్సులు నడుస్తాయి. అలాగే బాలాపూర్ గణేష్ మండపం నుండి తిరుగు ప్రయాణ బస్సులు ఉదయం 7:55 గంటలకు ప్రారంభమై రాత్రి 23:50 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.

ప్రతిష్టాత్మక హైదరాబాద్ గణేష్ ఉత్సవాల వేళ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సుఖవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎండీ నాగిరెడ్డి వివరించారు.

## విజయ డెయిరీని బలోపేతం చేసి పాడి రైతులకు అండగా నిలుస్తాం

వార్తా 2 లో

ప్రజాబలం

13 సెప్టెంబర్ 2026 ఆదివారం

# ప్రైవేటీకరణ వివాదంలో ఇస్రో

ఇస్రో ప్రైవేటీకరణ అంశం చుట్టూ వివాదం రాజుకుంది.ఇస్రో ప్రైవేటీకరణ అంశంపై స్పష్టత ఇవ్వాలంటూ ఆ సంస్థకు చెందిన తొమ్మిది ఉద్యోగ సంఘాలు చైర్మన్‌కు లేఖ రాయడం ఈ అంశంపై చర్చకు దారితీసింది.అయితే, ఈ ప్రైవేటీకరణ అంశం 'నిరాధారమైనది' అని ఇస్రో చెబుతోంది.ఇదే విషయంపై ఇండియన్ నేషనల్ – స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ చైర్మన్ పవన్ కుమార్ గోయెంకా 'ఎక్స్'లో స్పందించారు.'భారత అంతరిక్ష రంగానికి ఇస్రో మూల స్తంభంగా ఉంటుంది" అని ఆయన చెప్పారు.న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) తరఫున ఇస్రో తయారు చేసిన ఎన్నో సాంకేతికతలు వాణిజ్య అవసరాలకు వాడుకునేందుకు స్టార్టప్‌లకు బదిలీ అయ్యాయని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక సమాచారం ప్రకారం తెలుస్తోంది.అయితే, ప్రైవేటు సంస్థల కారణంగా భారత అంతరిక్ష రంగం అభివృద్ధికి ఊతం ఇచ్చినట్లవుతోందని స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ కో–ఫౌండర్ పవన్ కుమార్ చెప్పారు.సెప్టెంబరు 5న జీఎస్ఎల్వీ ద్వారా ఇస్రో జియో ఇమేజింగ్ శాటిలైట్స్‌ను ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించింది.ఇది జరిగిన కొన్ని గంటల తర్వాత ఇస్రోలోని తొమ్మిది ఉద్యోగ సంఘాలు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్‌కు బహిరంగ లేఖ రాశాయి.ప్రైవేటీకరణ, భవిష్యత్తులో ఇస్రో పాత్ర తదితర అంశాలను ప్రస్తావిస్తూ లేఖను విడుదల చేశారు ఉద్యోగులు.ఉద్యోగ సంఘాల తరఫున ఇస్రోలోని 5వేల మంది ఉద్యోగులకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నామని, మొత్తం 18,100 మంది ఉద్యోగులలో తమ సంఘాల ప్రతినిధులు 27శాతం మంది ఉన్నారని అందులో ప్రస్తావించారు.అసలు ఈ వివాదానికి ఆగస్టులో ఇన్–స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి.రానున్న రోజుల్లో రాకెట్లు (లాంచ్ వెహికల్స్)ను ఇస్రో స్వయంగా తయారు చేయదు. వాటి తయారీ బాధ్యత ప్రైవేటు సంస్థలు లేదా ప్రభుత్వ రంగ సంస్థలకే అప్పగిస్తాం. ఇప్పటికే ఎస్ఎస్ఎల్వీ ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలోనే తయారువుతోంది.రోజువారీ ప్రయోగాలకు ఉపయోగించే లాంచ్ వెహికల్స్ కాకుండా ప్రత్యేక సందర్భాలు, పరిశోధనలు, ప్రత్యేక కక్ష్యలో ప్రవేశపెట్టే రాకెట్లను తయారు చేసే సాంకేతికతపై ఇస్రో దృష్టి పెడుతుంది. ఆ తర్వాత ఆ టెక్నాలజీని కూడా ప్రైవేటు రంగానికి బదిలీ చేస్తుంది" అని పవన్ గోయెంకా చెప్పారు.ఇప్పటికే 120 రకాల టెక్నాలజీలను ప్రైవేటు సెక్టార్‌కు బదిలీ చేశామని చెప్పారు పవన్ గోయెంకా.ఈ వ్యాఖ్యలు భారత అంతరిక్ష రంగంలో పెద్దఎత్తున చర్చకు దారి తీశాయి ఇస్రోను ప్రైవేటీకరిస్తారని లేదా దాని పాత్రను తగ్గించే ప్రయత్నం జరుగుతోందనే ఊహాగానాలు, తప్పుదోవ పట్టించే సమాచారం ప్రచారం జరుగుతోంది. ఇది పూర్తిగా తప్పు, నిరాధారం" అని ఇస్రో చెప్పింది.అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచడమంటే ఇస్రో పాత్రను తగ్గించడం కాదని సంస్థ స్పష్టం చేసింది."భారత అంతరిక్ష రంగానికి నెక్స్ట్ జనరేషన్ సాంకేతికతల వృద్ధిపై ఇస్రోకు వీలు కల్పించాలన్నదే దీని ప్రధాన ఉద్దేశం" అని చెప్పింది.అంతరిక్ష రంగంలో భారత్ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రైవేటు రంగం కీలకమని స్కైరూట్ ఏరోస్పేస్ కో ఫౌండర్ పవన్ కుమార్ చందన చెప్పారు.భారత తొలి ప్రైవేటు ఆర్బిటాల్ రాకెట్ 'విక్రమ్ –1'ను స్కైరూట్ ఏరోస్పేస్ ఇటీవలే విజయవంతంగా ప్రయోగించింది."ఇస్రో, ప్రైవేటు స్పేస్ సెక్టార్‌లను కలిపే చూడాలి. అందులో ఇస్రో కీలకమైనది. ప్రైవేటు సెక్టార్ కంపెనీలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ఈ రెండూ కలిస్తేనే భారత అంతరిక్ష రంగం ముందుకు సాగుతుంది" అని ఆయన చెప్పారు.కేంద్ర ప్రభుత్వం 2023లో 'ఇండియన్ స్పేస్ పాలసీ' తీసుకువచ్చింది. 2024 ఫిబ్రవరిలో స్పేస్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.ఆ తర్వాత అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లు పెద్దఎత్తున వచ్చాయి. ప్రైవేటు కంపెనీల నియంత్రణ, ప్రోత్సాహకానికి ఇన్–స్పేస్ పనిచేస్తుంది.భారత్‌లో 2033 నాటికి స్పేస్ ఎకానమీ (అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థ) 45 బిలియన్ డాలర్ల (సుమారు 4,248,000 కోట్లు)కు చేరుకుంటుందని అంచనా. ఇందులో 11 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1,038,000 కోట్లు )విలువైన ఎగుమతులు ఉంటాయని భారత్ అంచనా వేస్తోంది.ఈ ఏడాది జులై నాటికి భారత్ స్పేస్ ఎకానమీ సుమారు 8.4 బిలియన్ డాలర్లుగా ఉందని పీఐబీ వెల్లడించింది.2014లో ఒకే ఒక్క స్పేస్ టెక్నాలజీ స్టార్టప్ ఉండగా ఈ ఏడాది మార్చి 31 నాటికి భారత స్టార్టప్‌లలో పెట్టుబడులు 618.5 మిలియన్ యూఎస్ డాలర్లకు (సుమారు రూ. 58,340 కోట్లు) చేరుకున్నాయి.2021–22 లో ఈ పెట్టుబడులు 100.5 మిలియన్ డాలర్లు( సుమారు రూ. 9,480 కోట్లు) ఉండగా.. ఈ ఏడాది మార్చి నాటికి ఆరు రెట్లు పెరిగాయి.ఈ ఆగస్టు నాటికి భారత్‌లో 440 స్పేస్ టెక్నాలజీ స్టార్టప్‌లు రిజిస్టర్ అయినట్లు డీపీఐఐటీ స్టార్టప్ ఇండియా పోర్టల్ లెక్కలు చెబుతున్నాయని పీఐబీ రిపోర్టు చేసింది.ప్రస్తుతం భారత్‌లో ఉన్న స్పేస్ టెక్నాలజీ స్టార్టప్‌లలో 18 స్టార్టప్‌లతో పాటు 52 ప్రభుత్వేతర సంస్థలకు కలిపి అంతరిక్ష రంగ కార్యకలాపాలు నిర్వహించేందుకు 113 ఆథరైజేషన్స్ దక్కాయి."ప్రైవేటు సెక్టార్ పురోగతి అనేది భారత అంతరిక్ష రంగానికి 'బూస్ట్' అవుతుంది. వేలాది ఉద్యోగాలు వస్తాయి. గత మూడేళ్లలో 5వేల ఉద్యోగాలు రాగా, బిలియన్ డాలర్ల పెట్టుబడులు ప్రైవేటు స్పేస్ రంగంలోకి వచ్చాయని గణంకాలు స్పష్టం చేస్తున్నాయి" అని బీబీసీతో పవన్ కుమార్ చందన చెప్పారు.ఇస్రో వినియోగిస్తున్న యంత్రాలలో 80శాతం భాగాలు ప్రైవేటు కంపెనీలే తయారు చేస్తున్నాయని చెప్పారు పవన్ కుమార్ చందన.ఎస్ఎస్ఎల్వీ సాంకేతికతను 2025 సెప్టెంబరు 10న హెచ్ఏఎల్‌కు ఇస్రో, న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్), ఇన్–స్పేస్ సంయుక్తంగా బదలాయించాయి.ఇవి కాకుండా ఇస్రో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ తయారు చేసిన దాదాపు 83 రకాల సాంకేతికతలను బదిలీ చేసేందుకు వివిధ సంస్థలతో ఇన్–స్పేస్ సమన్వయంతో 118 ఒప్పందాలు చేసుకుంది ఎన్ఎస్ఐఎల్.ఇందులో ఎస్ఎస్ఎల్వీ సాంకేతికత సహా ఇండియన్ మినీ శాటిలైట్–1 బస్, ఇస్రో లేజర్ గైరో (ఐఎల్జీ), ట్రై బ్యాండ్ (ఎస్, ఎక్స్, క) యాంటెన్నా ఫీడ్, సిరామిక్ సెర్వో యాక్సెలెరోమీటర్ వంటి సాంకేతికతలున్నాయి.2022లో అగ్నికుల్ కాస్మోస్, స్కైరూట్ ఏరోస్పేస్, పిక్సెల్ మొదలైన స్టార్ట్ ప్పులకు వివిధ టెక్నాలజీల బదలాయింపు మొదలవగా.. ఇప్పటికీ స్పేస్ రంగంలో స్టార్ట్అప్పులకు టెక్నాలజీ బదలాయింపు కొనసాగుతోంది.రానున్న సంవత్సరాల్లో కమర్షియల్ రాకెట్ల ప్రయోగానికి భారత్ సిద్ధమవుతోంది. ఇప్పటికే స్కైరూట్ ఏరో స్పేస్ 2022లో సబ్ ఆర్బిటాల్ రాకెట్, 2026లో ఆర్బిటాల్ రాకెట్లను ప్రయోగించింది.2026–27 ఆర్థిక సంవత్సరంలో రెండు రాకెట్ ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇన్–స్పేస్ ప్రకటించింది.అలాగే 2027–28 ఆర్థిక సంవత్సరంలో ఆరు ప్రైవేటు రాకెట్ ప్రయోగాలు చేపట్టాలని అంచనా కాగా, ఆయా ప్రయోగాలకు ఇంకా అనుమతులు రావాల్సి ఉందని ఇన్–స్పేస్ చెబుతోంది.

# విజయ డెయిరీని బలోపేతం చేసి పాడి రైతులకు అండగా నిలుస్తాం



హైదరాబాద్: విజయ డెయిరీని మరింత బలోపేతం చేసి పాడి రైతులకు అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. శాసనమండలిలో విజయ డెయిరీ పాల సేకరణకు సంబంధించిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.

విజయ డెయిరీ (TGDDCF)లో పాల సేకరణలో తాత్కాలికంగా స్వల్ప తగ్గుదల నమోదైందని మంత్రి తెలిపారు. దీర్ఘకాలంగా కొనసాగిన లీన్ సీజన్ కారణంగానే ఈ తగ్గుదల ఏర్పడిందని వివరించారు.

గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో విజయ డెయిరీ రోజువారీ సగటు పాల సేకరణ వివరాలను మంత్రి వెల్లడించారు.

ఏప్రిల్ 2023 -- మార్చి 2024: రోజుకు 3.60 లక్షల లీటర్లు,

ఏప్రిల్ 2024 -- మార్చి 2025: రోజుకు 4.00 లక్షల లీటర్లు,

ఏప్రిల్ 2025 -- మార్చి 2026: రోజుకు 3.36 లక్షల లీటర్లు అని తెలిపారు.

పాడి రైతుల సంక్షేమం, విజయ డెయిరీ బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. పాడి రంగంలో రైతులకు మరింత భరోసా కల్పించడంతో పాటు విజయ డెయిరీని ఆధునికీకరించడం, పాల ఉత్పత్తుల మార్కెటింగ్‌ను పెంచడం, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.

పాడి రైతులకు చెల్లించాల్సిన పాల సేకరణ బకాయిలు ఏవీ లేవని మంత్రి స్పష్టం చేశారు.

రైతుల నుంచి సేకరించిన పాలకు సంబంధించి ప్రభుత్వం, విజయ డెయిరీ చెల్లింపుల విషయంలో ఎలాంటి బకాయిలు లేవని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని పాడి రైతులకు దేశంలోనే అత్యధిక ధర చెల్లిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

ప్రభుత్వం కృత్రిమ పన్నీరు ను నిషేధించిందని,విజయ డైరీ కేవలం పాలతో తయారు చేసే పన్నీరును విక్రయిస్తోందని తెలిపారు.విజయ డైరీకి ఆదాయం పెంచే విధంగా ఆయా స్థలాల్లో పెట్రోల్ బంక్ లు , షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. పశు వైద్య శాఖ లో 110 మంది డాక్టర్ లను 304 కాంపౌండర్లను నియమించామని తెలిపారు.

రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి పాడి గేదెలను పంపిణీ చేసి పాల ఉత్పత్తులను పెంచేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.డిమాండ్ కు సప్లై కి మధ్య వ్యత్యాసం తగ్గిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

పాడి రైతుల ప్రయోజనాలే ప్రజా ప్రభుత్వానికి ప్రాధాన్యత అని, విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

# పదవి కాదు.. దేశ సేవే

## ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం

**–స్వీయ క్రమశిక్షణతోనే సుపరిపాలన.. మోదీ నాయకత్వం ఆదర్శం**

**5 Lessons in Leadership, Discipline, and Serviceµ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో**

**గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా**

**– పుస్తక రచయిత యువ న్యాయవాది అంబర్ అగర్వాల్ కు గవర్నర్ అభినందన**




హైదరాబాద్, సెప్టెంబరు 12, 2026: పదవి, అధికారం కంటే దేశ సేవకే ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఆయన నాయకత్వం, క్రమశిక్షణ, దేశం పట్ల నిబద్ధత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.

హైటెక్ సిటీలోని నోవాటెల్‌లో యువ న్యాయవాది అంబర్ అగర్వాల్ రచించిన »Governance of the Self: 75 Lessons in Leadership, Discipline, and Serviceµ పేరుతో రచించిన పుస్తకాన్ని రాష్ట్ర గవర్నర్, ఇతర గెస్ట్ లతో కలిసి ఆవిష్కరించారు. రచయిత యువ న్యాయవాది అంబర్ అగర్వాల్ కు గవర్నర్ అభినందించారు.

ఈ సందర్భంగా గవర్నర్ తన సందేశాన్ని ఇచ్చారు.

నాయకత్వం ముందుగా మనల్ని మనం పాలించుకోవడంతోనే ప్రారంభమవుతుందని గవర్నర్ అన్నారు. స్వీయ క్రమశిక్షణ, సంయమనం, కర్తవ్యనిష్ఠ, నిస్వార్థ సేవలను జీవితంలో ఆచరించినప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇతరులకు చెప్పే విషయాలను ముందుగా తాము ఆచరించాలని సూచించారు.

పదవులు, అధికారాలు శాశ్వతం కావని.. ప్రజా జీవితంలో చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. సింహాసనం అధిష్ఠించడమే లక్ష్యంగా కాకుండా దేశ ప్రయోజనాలే ధ్యేయంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రధాని మోదీకి పలు దేశాలు అత్యున్నత గౌరవాలు అందించిన విషయాన్ని గవర్నర్ ప్రస్తావించారు. ఆయా గౌరవాలను వ్యక్తిగత గౌరవంగా కాకుండా భారతదేశానికి దక్కిన గౌరవంగా ప్రధాని భావించడం ఆయన దేశభక్తికి నిదర్శనమన్నారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్ఠను పెంచుతున్నారని తెలిపారు.

వేగం కంటే నిరంతర కృషి ముఖ్యమని గవర్నర్ అన్నారు. కుందేలు--తాబేలు కథను ఉదాహరణగా చెబుతూ.. తీవ్రత కంటే నిరంతరతే విజయానికి కీలకమని పేర్కొన్నారు. రాజకీయ, సామాజిక, పరిపాలనా రంగాల్లో పనిచేసే ప్రతి ఒక్కరూ సంయమనం, కర్తవ్యనిష్ఠ, నిస్వార్థ సేవను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు "నేను దేశానికి ఏమి చేయాలి?" అని ఆలోచించాలని గవర్నర్ సూచించారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చి సేవాభావంతో పనిచేస్తే బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించగలమని శ్రీ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే, మాజీ డీజీపీ డాక్టర్ అరవింద్‌రావు, సామాజిక కార్యకర్త శ్రీమతి తేమ్సుతులా ఇమ్సోంగ్ లు తమ సందేశంలో యువతలో క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు అంబర్ అగర్వాల్ రచించిన »Governance of the Self: 75 Lessons in Leadership, Discipline, and Serviceµ దోహదం చేస్తుందన్నారు. చిన్న వయస్సులో మంచి పుస్తకం రచించారని పేర్కొంటూ అంబర్ అగర్వాల్ లు అభినందించారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఎంపీ లు ధర్మపురి

# తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్

మొదటి పేజీ తరువాయి

గణేశ్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా సాగేందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలని కోరారు. ఈ ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిర్వాహకులకు తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గణేశ్ ఉత్సవాలకు సంబంధించి గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామని చెప్పారు. నిర్వాహకుల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి తానే సమీక్ష నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రితెలిపారు. గణేశ్ మండపాలకు అతిథులను ఆహ్వానించిన సందర్భాల్లో ఆ వివరాలను నిర్వాహకులు స్థానిక కమిషనరేట్ కు అందించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పాటు అనుకోని పరిణామాలు జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు నిర్వాహకులు అందించే సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని, అయితే, మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని చెప్పారు ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుందని అన్నారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మలకు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిమజ్జన ప్రక్రియ సాఫీగా సాగడానికి చెరువుల వద్ద చుట్టూ క్రేన్లను ఏర్పాటు చేయడానికి అనుగుణంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పహల్గాం దాడిపై బ్రిక్స్ దేశాల తీవ్ర ఖండన.. ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్

**పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన బ్రిక్స్ దేశాలు**

**ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానాన్ని పునరుద్ఘాటించిన కూటమి**

**న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో ఉగ్రవాదంపై కీలక తీర్మానం ఆమోదం**

**ఉగ్రవాదాన్ని ఏ మతానికీ, జాతికీ ముడిపెట్టొద్దని స్పష్టం**

**ఉగ్రవాదులకు, వారి మద్దతుదారులకు అండగా నిలవొద్దని పిలుపు**



న్యూఢిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో సభ్య దేశాలు ఉగ్రవాదంపై కీలక తీర్మానం చేశాయి. 2025లో జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదం 'ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోం' అనే విధానానికే తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించాయి. ఈ మేరకు సెప్టెంబర్ 12న ఆమోదించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్'లో తమ నిర్ణయాన్ని స్పష్టం చేశాయి. 2025 ఏప్రిల్ 22న పహల్గాంపై జరిగిన ఉగ్రదాడిని అత్యంత కఠిన పదజాలంతో ఖండిస్తున్నట్లు బ్రిక్స్ నేతలు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడం, పలువురు గాయపడటం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎప్పుడు, ఎవరు, ఏ కారణంతో చేపట్టినా అవి నేరపూరితమైనవేనని, ఏమాత్రం సమర్థనీయం కావని తేల్చిచెప్పారు. సరిహద్దులు దాటి సాగే ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదానికి నిధులు సరఫరా, వారికి సురక్షిత ఆశ్రయాలు కల్పించడం వంటి అన్ని రూపాల్లోని ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాడతామని బ్రిక్స్ దేశాలు ప్రతిజ్ఞ చేశాయి.

ఉగ్రవాద నిరోధక చర్యల్లో ద్వంద్వ ప్రమాణాలను పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఉగ్రవాదాన్ని ఏ మతానికీ, జాతీయతకూ, నాగరికతకూ లేదా నిర్దిష్ట జాతి సమూహానికీ ముడిపెట్టకూడదని నేతలు పిలుపునిచ్చారు. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేవారిని, వారికి మద్దతునిచ్చే వారిని జాతీయ, అంతర్జాతీయ చట్టాల ప్రకారం బాధ్యులను చేసి, న్యాయస్థానం ముందు నిలబెట్టాలని కోరారు. ముఖ్యంగా యువతలో పొంచి ఉన్న తీవ్రవాదాన్ని, రాడికలైజేషన్‌ను ఎదుర్కోవడానికి సభ్య దేశాల మధ్య సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని నొక్కిచెప్పారు. అయితే, ఈ దాడి వెనుక ఏ దేశపు మద్దతు ఉందనే విషయాన్ని ఈ డిక్లరేషన్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. గతంలో 2025 బ్రిక్స్ రియో డిక్లరేషన్‌లోనూ, టియాంజిన్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులోనూ పహల్గాం ఘటనపై ఇదే తరహాలో ఖండన తీర్మానాలు వెలువడటం గమనార్హం.

## పశువుల గర్భకోశ చికిత్స శిబిరం

నాగర్ కర్నూల్ మండలంలోని మలకా పూర్ గ్రామం లో పశు వైద్య అధికారి డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేసి, గర్భకోశ వ్యాధులు రాకునీడా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె సూచించారు. మొత్తం 32 గేదెలకు గర్భకోశ వ్యాధులకి చికిత్స చేశారు, 20 దూడలకు నట్టల మందులు త్రాపించరు. మేకలకు ఆరోగ్య శిబిరం నిర్వహించి వాటి వ్యాధులకు సరైన చికిత్స చేశారు. మొత్తం 103 మేకలకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో లఎణతీజీఎణ పథకం ద్వారా ఆవులకు, గేదెలకు, పందులకు, కోళ్లకు షేడ్ గురించి, అజోల్లా వల్ల ఉపయోగాలు, ఎఇఇ ద్వారా బ్యాంక్ నుండి రుణాల మంజూరు గురించి రైతులకు డాక్టర్ గారు సుంచించారు, ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చేనమోని రాముడు, ఉప సర్పంచ్ ం. కుర్వమ్మ, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు చిత్తశుద్ధి అమోఘం: కేంద్రమంత్రి జేపీ నడ్డా

**సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు చొరవను కొనియాడిన కేంద్ర మంత్రి నడ్డా**

**అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్రం పూర్తి సహకారం**

**ఏపీ 'సంజీవని' కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో పరిశీలిస్తామన్న నడ్డా**

**సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సురక్షితంగా ఉందని ప్రశంస**

**'వంటిల్లే ఫార్మసీ-ఆహారమే ఔషధం' అనే నినాదాన్ని సమర్థించిన కేంద్ర మంత్రి**

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జీవనాధారమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్న చిత్తశుద్ధి, పట్టుదల ప్రశంసనీయమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కొనియాడారు. కేవలం ఆరోగ్య రంగంపైనే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన జలవనరులపైనా ముఖ్యమంత్రికి ఉన్న పట్టు అద్భుతమని ఆయన అన్నారు. శనివారం విజయవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ-నీవా వంటి కీలక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబు చొరవ రాష్ట్ర ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారానే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఈ దిశగా చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పర్యటనకు వచ్చినప్పటికీ, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించడం గమనార్హం.

**అమరావతి బయో వ్యాలీకి కేంద్రం అండ**

రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయ తలపెట్టిన క్వాంటం బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనను జేపీ నడ్డా స్వాగతించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుపై మరింత లోతుగా చర్చించేందుకు, అవసరమైన సూచనలు చేసేందుకు త్వరలోనే కేంద్రం నుంచి ఒక సాంకేతిక బృందాన్ని అమరావతికి పంపుతామని వెల్లడించారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటుపై ముఖ్యమంత్రి చేసిన సూచనలు, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయని, వాటిని తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు.

**'సంజీవని'పై ప్రశంసలు.. జాతీయ స్థాయిలో పరిశీలన**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సంజీవని' కార్యక్రమంపై నడ్డా ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ఈ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగని అభివర్ణించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, నివారించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని, ఈ లక్ష్యంతో పనిచేస్తున్న సంజీవని కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**చంద్రబాబు సారథ్యంలో ఏపీ సురక్షితం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సురక్షితమైన చేతుల్లో ఉందని జేపీ నడ్డా అన్నారు. చంద్రబాబు ఒక దార్శనికుడని, నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కాకుండా, విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలోనూ చంద్రబాబు పోషిస్తున్న పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన "వంటిల్లే ఫార్మసీ-ఆహారమే ఔషధం" అనే మాటను నడ్డా తన ప్రసంగంలో పలుమార్లు ప్రస్తావించారు. ఆ మాటలు నూటికి నూరు శాతం నిజమని, ఆరోగ్యానికి అదే మూల సూత్రమని వ్యాఖ్యానించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారానే వ్యాధులను దూరం చేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాయని ఆయన స్పష్టం చేశారు.



# న్యూఢిల్లీ డిక్లరేషన్..ఐరాసనుంచి గాజా వరకు.. బ్రిక్స్ కీలక తీర్మానాలు ఇవే!

**ఐరాస భద్రతామండలి, ఐఎంఎఫ్,**

**ప్రపంచ బ్యాంక్ సంస్కరణలకు మద్దతు**

**ఏకపక్ష ఆంక్షలు, సుంకాలు,**

**రక్షణాత్మక వాణిజ్య విధానాలకు వ్యతిరేకత**

**గాజాలో కాల్పుల విరమణ,**

**మానవతా సాయం కొనసాగాలని డిమాండ్**

**జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తూ ఉగ్రవాదంపై**

**జీరో టాలరెన్స్ విధానం**

**ఉగ్ర నిధులు, సైబర్ నేరాలు,**

**మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సహకారానికి పిలుపు**




న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న 18వ బ్రిక్స్ సదస్సులో సభ్య దేశాలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచ వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాధాన్యం కల్పించాలని న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో పిలుపునిచ్చాయి. ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలకు అంతర్జాతీయ సంస్థల్లో ఎక్కువ ప్రాతినిధ్యం ఉండాలని స్పష్టం చేశాయి. ప్రపంచ వ్యవస్థ మరింత ప్రజాస్వామ్యబద్ధంగా, బహుళ ధ్రువంగా మారాలని బ్రిక్స్ నేతలు ఆకాంక్షించారు.

**ఐరాసలో సంస్కరణలకు మద్దతు**

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సంస్కరణలకు బ్రిక్స్ మరోసారి మద్దతు తెలిపింది. భారత్, బ్రెజిల్‌కు ఐరాసలో, ముఖ్యంగా భద్రతామండలిలో, మరింత కీలక పాత్ర కల్పించాలన్న ఆకాంక్షలకు చైనా, రష్యా మద్దతు తెలిపిన విషయాన్ని ప్రకటనలో స్వాగతించారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ సహా బ్రెట్టన్ వుడ్స్ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ఓటింగ్ హక్కు, నిర్ణయాధికారం పెరగాలని కోరారు. ఐరాసలో ఉన్నత పదవుల్లో మహిళల ప్రాతినిధ్యం కూడా పెరగాలని పేర్కొన్నారు.

**ఆంక్షలు, వాణిజ్య అడ్డంకులపై ఆగ్రహం**

ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు, ఇతర దేశాలపై విధించే ద్వితీయ ఆంక్షలను బ్రిక్స్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని, ఆహార భద్రత, ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంది. ఏకపక్ష సుంకాలు, పన్నేతర ఆంక్షలు, రక్షణాత్మక వాణిజ్య విధానాలు ప్రపంచ వాణిజ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచ వాణిజ్య సంస్థలో వివాద పరిష్కార వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కోరింది. డబ్ల్యూటీవో అప్పిలేట్ బాడీలో కొత్త సభ్యుల నియామకానికి మద్దతు తెలిపింది.

**గాజాపై స్పష్టమైన వైఖరి**

అంతర్జాతీయ వివాదాలకు యుద్ధం కాకుండా చర్చలు, దౌత్యం, మధ్యవర్తిత్వమే పరిష్కార మార్గాలని బ్రిక్స్ పేర్కొంది. గాజాలో కాల్పుల విరమణ కొనసాగాలని, మానవతా సాయం ఎలాంటి అడ్డంకులు లేకుండా అందాలని కోరింది. పాలస్తీనియన్లను బలవంతంగా తరలించడాన్ని ఆపాలని, పౌరులు, పౌర మౌలిక వసతులకు రక్షణ కల్పించాలని స్పష్టం చేసింది. 1967 సరిహద్దుల ఆధారంగా రెండు దేశాల పరిష్కారానికి మద్దతు తెలిపింది. తూర్పు జెరూసలేం పాలస్తీనా రాజధానిగా ఉండాలని పేర్కొంది. ఐరాసలో పాలస్తీనాకు పూర్తిస్థాయి సభ్యత్వానికి మద్దతు ఇచ్చింది. లెబనాన్‌లో కాల్పుల విరమణను స్వాగతిస్తూ ఐరాస తీర్మానం 1701 అమలు చేయాలని కోరింది.

**సూడాన్, సిరియాపైనా కీలక పిలుపు**

సూడాన్‌లో తక్షణమే శాశ్వత కాల్పుల విరమణ జరగాలని బ్రిక్స్ కోరింది. ప్రజలకు మానవతా సాయం అందించేందుకు అడ్డంకులు తొలగించాలని పేర్కొంది. సమస్యకు ఆఫ్రికా దేశాలే పరిష్కారం చూపాలన్న విధానాన్ని సమర్థించింది. సిరియాలో ఆ దేశ ప్రజల ఆధ్వర్యంలో, ఐరాస సహకారంతో రాజకీయ ప్రక్రియ కొనసాగాలని తెలిపింది. ఆక్రమణ దళాలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని పిలుపునిచ్చింది.

**ఉగ్రవాదంపై కఠిన నిర్ణయం**

ఉగ్రవాదానికి ఎలాంటి మినహాయింపులు ఉండకూడదని బ్రిక్స్ స్పష్టం చేసింది. అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని ఖండించింది. 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గావ్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఆ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఖండిచిది. ఐరాసలో సమగ్ర అంతర్జాతీయ ఉగ్రవాద వ్యతిరేక ఒప్పందాన్ని త్వరగా ఆమోదించాలని కోరింది.

ఉగ్రవాదాకి నిధులు, మానవ అక్రమ రవాణా, ఆయుధాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు దేశాల మధ్య సహకారం పెరగాలని సూచించింది. డ్రగ్స్ ద్వారా జరిగే మనీలాండరింగ్, సైబర్ నేరాలు, అక్రమ వర్చువల్ ఆస్తుల లావాదేవీలపైనా దృష్టి పెట్టాలని పేర్కొంది. అంతర్జాతీయంగా పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నెట్‌వర్క్‌లను ఎదుర్కొనేందుకు సమన్వయం పెంచాలని తెలిపింది. ఆస్తుల రికవరీ, పరారీలో ఉన్న నిందితుల గుర్తింపు, సరిహద్దులు దాటి జరిగే అవినీతిని అడ్డుకునే కొత్త సహకార విధానాలను కూడా బ్రిక్స్ స్వాగతించింది.

## పత్తికొండ సిఐ జయన్నను తక్షణమే సస్పెండ్ చేయాలి - జర్నలిస్ట్, ప్రజాసంఘాలు

బేతంచెర్ల పత్తికొండ విశాలాంధ్ర విలేఖరి నాగరాజుపై అసహజ ప్రవర్తనతో దాడి చేసి,అనుచిత వ్యాఖ్యలు చేసిన పత్తికొండ సిఐ జయన్న తక్షణమే సస్పెండ్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకులు డి. వెంకట రాముడు,ఆధ్వర్యంలోబేతంచెర్ల పాత బస్టాండ్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజే, ఏపీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు డి. వెంకట రాముడు,నాగ మధు,సిపిఎం సీనియర్ నాయకులు ఎల్లయ్య,సిపిఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్,వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు పిట్టల జాకీర్,లు మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యలను సమాజానికి తెలియజేసే విలేకరులకే రక్షణ లేకపోవడం సిగ్గుచేటని,అసంబద్ధ,అనుచిత వ్యాఖ్యలు చేసి,దాడికి పాల్పడిన పత్తికొండ సిఐ జయన్న పైవెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.నిత్యం ఎక్కడో ఒకచోట జర్నలిస్టులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని,జర్నలిస్టుల హక్కులను కాలరాసే వ్యక్తులు, దురుసు ప్రవర్తన కలిగిన అధికారులపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు పునరావృత్తం కావని,ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే ఈ దాడుల పరంపర కొనసాగుతూనే ఉంటుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాదయాత్రే.. సర్వరోగనివారిణి....

విజయవాడ, సెప్టెంబర్ 12, ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల క్యాడర్‌తో, నేతలతో మాట్లాడేటప్పుడు కళ్లు మూసుకుందాం.. కాలం గడిచిపోతుంది అనే ఊతపదాన్ని పదే పదే వాడుతుండటం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిత్యం క్షేత్రస్థాయిలో ఎండగట్టడం, ప్రజల్లో ఉండి నిరసనలు చేయడం కంటే.. ఐదేళ్ల కాలాన్ని దాటవేయడమే ప్రధాన వ్యూహంగా ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తోంది. మరో ఏడాది ఓపిక పడితే కళ్లు మూసుకునేలోపు పాదయాత్ర సమయం వచ్చేస్తుందని, ఆ ఒక్క పాదయాత్ర చేస్తే చాలు మళ్లీ ఓటర్లు బ్రహ్మరథం పడతారని క్యాడర్‌కు నూరిపోస్తున్నారు. అయితే, వైసీపీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్రమైన రాజకీయ, సంస్థాగత సమస్యలకు పాదయాత్ర అనేది సర్వరోగ నివారిణి అని జగన్ నమ్మడం ఎంతవరకు సమంజసం?ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో పాదయాత్రలకు ఒక ప్రత్యేకమైన గ్లామర్, ఆకర్షణ ఉండేవి. వైఎస్ రాజశేఖర రెడ్డి, చంద్రబాబు నాయుడు, ఆ తర్వాత వైఎస్ జగన్ చేసిన పాదయాత్రలు వారిని అధికార పీఠం ఎక్కించాయన్నది పచ్చి నిజం. కానీ, ఒకే రాజకీయ వ్యూహం ప్రతిసారీ పలికిస్తుందనుకోవడం పొరపాటే. 2019 నాటికి ఉన్న పరిస్థితులు, సోషల్ మీడియా ప్రభావం, ఓటర్ల మానసిక స్థితి వేరు.. నేటి పరిస్థితులు వేరు. ఒకప్పుడు పర్యటనల ద్వారా ప్రజలను కలవడం కొత్తగా ఉండేది, కానీ ఇప్పుడు డిజిటల్ యుగంలో నాయకుడి ప్రవర్తన, ప్రతిస్పందనలు ప్రతిరోజూ ప్రజల వద్దకే చేరుతున్నాయి. కేవలం ఎన్నికల ముందు ఐదు వేల కిలోమీటర్లు నడిచేస్తే అధికార పీఠం దక్కేంత అమాయకంగా నేటి ఓటర్లు లేరు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడటం, క్షేత్రస్థాయిలో కేడర్‌ను ముందుకు నడిపించడం ప్రధాన బాధ్యత. కానీ, "కళ్లు మూసుకుంటే ఐదేళ్లు గడిచిపోతాయి అనే ధోరణి పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యకర్తలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలు, కేసులు, స్థానిక వివాదాల్లో తమకు అండగా నిలబడే నాయకత్వం కరువైందనే భావన వైసీపీ శ్రేణుల్లో ఉధృవిస్తోంది. ప్రజా పోరాటాలు చేయకుండా, కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై ఎన్నికల ముందు వస్తా అని చెప్పడం వల్ల పార్టీ క్షేత్రస్థాయి పునాదులు మరింత బలహీనపడే ప్రమాదం ఉందనే విశ్లేషణలు వస్తున్నాయి.నేటి ఓటర్లు, ముఖ్యంగా జెన్ జీ, తటస్థ ఓటర్లు ఒక నాయకుడు నిరంతరం ఎలా స్పందిస్తున్నాడు, అసెంబ్లీకి వెళ్తున్నారా లేదా, ప్రజా సమస్యలపై ఎలాంటి ప్రతిపాదనలు ఇస్తున్నారనేది గమనిస్తున్నారు. 2019లో ఇచ్చిన హామీలు, ఆ తర్వాత ఐదేళ్ల పాలనను అనుభవించిన ప్రజలు, ఇప్పుడు కేవలం ఓదార్పులు లేదా సుదీర్ఘ నడకలకే ఓటేస్తారని భావించడం రాజకీయ అపరిపక్వత కిందకే వస్తుంది. పాదయాత్రలకు ఉన్న వాల్యూ కాలక్రమేణా తగ్గిపోయింది. పవన్ కల్యాణ్ చేసిన వారాహి యాత్ర లేదా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలు సైతం సాంప్రదాయ పాదయాత్రల రూపురేఖలను మార్చేశాయి. ఈ నేపథ్యంలో జగన్ పాత తరహా పాదయాత్రనే మళ్లీ నమ్ముకోవడం పెద్ద రిస్క్.వైసీపీ ఎదుర్కొంటున్న అసలు సమస్య పాదయాత్ర లేకపోవడం కాదు. ప్రతి చిన్న విషయానికీ అధినేతపైనే ఆధారపడే సంస్కృతి ఉంది. ఇలాంటి సమయంలో కళ్లు మూసుకుందాం అనే మంత్రం జపిస్తే.. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికికే ప్రమాదం వస్తుంది. ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితిలో ఉన్న పార్టీకి, నిరంతర ప్రజా ఉద్యమాలే ఊపిరి పోస్తాయి తప్ప, రాబోయే పాదయాత్ర కోసం చేసే నిరీక్షణ కాదు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ను ఒక మాయాజాలంగా భావిస్తున్నారు. కానీ రాజకీయాల్లో కాలం దానంతట అదే మాయలు చేయదు. ప్రజా సమస్యలపై పోరాడకుండా, కేవలం కళ్లు మూసుకుని కాలం గడిపేస్తే మళ్లీ జనం ఓటేస్తారనుకోవడం రాజకీయ భ్రమ మాత్రమే. 2029 నాటికి రాజకీయ సమీకరణాలు, జనాభా మార్పులు, ఓటర్ల ప్రాధాన్యతలు ఎలా ఉంటాయో అంచనా వేయకుండా, ఒకే సెంటిమెంట్‌ను పదే పదే నమ్ముకుంటే అది వైసీపీకే పెద్ద దెబ్బగా మారే అవకాశం ఉందనేది రాజకీయ విశ్లేషకుల స్పష్టమైన అభిప్రాయం

# వంద శాతం స్ట్రైక్ రేట్ పై దృష్టి

తిరుపతి, సెప్టెంబర్ 12, ఏపీలో స్థానిక సంస్థల వేడి రాజుకుంది. అయితే సాధారణంగా ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు ముందుగా తమ ఆసక్తిని వ్యక్తం చేస్తారు. అలా కూటమిలోని మూడు పార్టీలలో ఔత్సాహికులు తమ అభిలాషను వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారికంగా ఎవరూ బయటకు చెప్పలేకపోతున్నారు. దానికి కూడా కూటమిగా ఉండడం. ఎవరికి వారుగా ముందుగా ప్రకటించుకోవద్దని తమ పార్టీల నాయకులకు కూటమి పార్టీల అధినాయకత్వాలు హెచ్చరించిన నేపథ్యం ఉంది. అదే సమయంలో సీట్లు ఎవరికి ఎంత శాతం అన్న లెక్క ముందు తేల్చుకోవాలని చూస్తున్నారు. ఐక్యంగా పోటీ చేయడానికే కూటమి పార్టీలు సూత్రప్రాయంగా నిర్ణయించాయి. దాంతో సర్దుబాటు కోసం సీట్ల విషయంలో చర్చకు మూడు పార్టీల అధినాయకత్వాలు కలిసి చర్చించడానికి సిద్ధపడుతున్నాయి ఇక కూటమి పార్టీలలో ముఖ్యమైన మిత్ర పక్షం జనసేన. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకృతి వైద్యం కోసం కేరళం వెళ్ళిన సంగతి విధితమే. ఆయన ఇపుడు అక్కడే ఉన్నారు. ఆయన ఎపుడు వస్తారు అంటే ఎవరికి వారికి ఊహాగానాలు ఉన్నాయి. అయితే తాజాగా జనసేన పార్టీ సామావేశంలో ఆ పార్టీ సీనియర్ నేత మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ నెల 15న పవన్ వస్తారు అని చెప్పడం జరిగింది. ఆయన పార్టీ ఆఫీసుకి వచ్చి స్థానిక సంస్థల ఎన్నికల మీద సమీక్షలు నిర్వహిస్తారు అని చెప్పారు.

పవన్ బీ ఫారాలు ఇస్తారని ఆయన సంతకం చేసిన బీ ఫారాలు ఉన్న వారే అభ్యర్థులుగా ఉంటారని ఈ లోగా ఎవరు పోటీ చేస్తామని ప్రకటించుకున్నా అది తొందరపాటు వ్యక్తిగతం అవుతుందని అంటున్నారు. దాంతో పవన్ వచ్చాక కూటమి నేతల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో చర్చలు జరుగుతాయని అంటున్నారు మరో వైపు చూస్తే బీజేపీ కూడా సీట్ల సర్దుబాటు విషయంలో ఫోకస్ పెట్టింది అని అంటున్నారు. ఆ పార్టీ కూడా కూటమితో పొత్తులో ఉంటే గణనీయంగా సీట్లు గెలుచుకోవచ్చు అని భావిస్తోంది. ఈసారి ఆ పార్టీ నుంచి కూడా అనేక మంది పోటీకి తయారుగా ఉన్నారు. విశాఖ, రాజమండ్రి మేయర్ సీట్ల కోసం బీజేపీ పట్టుబడుతోంది. అలాగే జెడ్పీల విషయానికి వస్తే అల్లూరి జిల్లాతో పాటు గోదావరి జిల్లాలు కోస్తాలో కొన్ని కోరుకుంటోంది అని అంటున్నారు. ఈ ప్రచారం ఇలా ఉండగానే స్థానిక ఎన్నికల విషయంలో ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్ స్పందించారు. స్థానిక ఎన్నికల్లో సీట్ల పంపకాలపై క్లారిటీ రాలేదు అని ఆయన చెప్పడం విశేషం. రానున్న మూడు రోజులలో కూటమి పార్టీలు కూర్చుని చర్చిస్తామని చెప్పారు. అలాగే స్థానిక ఎన్నికల పోటీ విధివిధానాలపై చర్చ ఉంటుందని అన్నారు. ఈసారి బీజేపీ నుంచి కూడా వంద శాతం స్ట్రైక్ రేట్ కోసం ప్రయత్నిస్తామని మాధవ్ చెప్పడం విశేషం. స్థానిక ఎన్నికలపై ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ స్పందన చూస్తే మరో మూడు రోజులలో కూటమి పార్టీలు కలిసి కూర్చుని చర్చిస్తాయని క్లారిటీ అయితే వచ్చింది. వినాయకచవితి పండుగ దగ్గరలో ఉంది.

అది అయిన తరువాత ఈ నెల 16న చంద్రబాబు పవన్ కళ్యాణ్ మాధవ్ సీట్ల సర్దుబాటు గురించి కీలక చర్చలు జరుపుతారని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# రేసులోకి వచ్చిన ఆనం

నెల్లూరు సెప్టెంబర్ 12, నెల్లూరు జిల్లాకు చెందిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రస్తుతం యాక్టివ్ పాలిటిక్స్‌లోనే ఉన్నారు. ఆయన రాజకీయ రిటైర్మెంట్ ప్రకటించలేదు. అయితే.. ఆయన రిటైర్ అవుతున్నారని.. ఆయన వారసుడు ఎవరు ? అంటూ.. రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ, కూటమి ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఆనం విషయం తరచుగా తెరమీదికి వస్తోంది. దెబ్బకు డిలీట్ ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నారని చెబుతున్నారు. కానీ, ఆనం ఎక్కడా అసలు ఈ విషయం చెప్పలేదని అంటున్నారు. రిటైర్మెంట్ గురించిన వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని అంటున్నారు. మంత్రిగా ఆయన ప్రస్తుతం ఆత్మకూరు పట్టణ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి పనుల్లో (రోడ్ల విస్తరణ, క్రీడా ప్రాంగణాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి) పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారు. దీంతో ఇప్పుడు ఆనం యూటర్న్ తీసుకున్నారన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్నచర్చ.మరో మూడేళ్ల తర్వాత.. పోటీకి రెడీ కాలేరన్న వాదన సహజం. అయితే.. ఆత్మకూరుతో తనకు ఉన్న బంధం నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోనూ పోటీకి రెడీ అవుతానంటూ.. తన అనుచరులకు చెపుతున్నారట. కాబట్టి ప్రస్తుతానికి ఆత్మకూరు బరిలో వేరే వారు వస్తారనే ప్రశ్నే లేదు; ఆయనే అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే పోటీ చేయనున్నారు.. అని అంటున్నారు.టీడీపీ ఆలోచన మరో విధంగా ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఆనం.. టీడీపీ తరఫున ఆత్మకూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే.. వచ్చే ఎన్నికల నాటికి యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ నిర్ణ యించింది. ప్రధానంగా.. నారా లోకేష్ నాయకత్వాన్ని పెంచే దిశగా సమాలోచనలు చేస్తున్న దరిమిలా.. వృద్ధ నేతలను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆనంను నామినేటెడ్‌పదవికి షిఫ్టు చేసి.. ఆత్మకూరును వేరే వారికి ఇచ్చే ఆలోచనలో ఉన్నారన్నది స్థానికంగా జరుగుతున్న చర్చ. కానీ, ఆనం మాత్రం.. ఈ విషయాలు వెలుగు చూస్తున్న క్రమంలో మరింత యాక్టివ్ అవుతుండడం గమనార్హం.

# నాగబాబుకు జోడు పదవుల రచ్చ..

గుంటూరు, సెప్టెంబర్ 12, జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ (కేబినెట్ హోదా) కొణిదెల నాగబాబు చిక్కుల్లో పడ్డారా?. ఆయనకు జోడు పదవుల వివాదం తలనొప్పిగా మారబోతుందా?. సోషల్ మీడియా వేదికగా అదే చర్చ జరుగుతోంది.. జోడు పదవుల అంశం తెరపైకి వచ్చింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం జోడు పదవులు ఉండకూడదంటూ సోషల్ మీడియా వేదికగా కొత్త చర్చ మొదలైంది. గతంలో జయా బచ్చన్‌పై జోడు పదవులతో అనర్హత వేటు పడిందని.. ఎమ్మెల్సీగా ఉన్న నాగబాబుపై అనర్హత వేటు పడుతుందని కొందరు ట్వీట్‌లు చేశారు.ఏపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ నాగబాబును ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించి కేబినెట్ హోదా కల్పించింది. ఆయన జీతభత్యాలు, అలవెన్సులకు సంబంధించి జీవోలో పేర్కొన్నారు. అయితే ఏదైనా ఉభయ సభల్లో సభ్యులుగా ఉన్నవారు ఇతర లాభదాయక పదవుల్లో ఉండకూడదని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఏ)ని గుర్తు చేశారు.. ఒక వ్యక్తి అటు కేంద్ర ప్రభుత్వంలో కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వంలో కానీ లాభదాయకమైన పదవిలో ఉంటే.. వారి రాష్ట్ర శాసనసభ లేదా శాసనమండలి సభ్యుడిగా పదవిలో కొనసాగడానికి అనర్హుడవుతారని రాజ్యాంగంలో స్పష్టం ఉందని పేర్కొన్నారు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తూ ఎమ్మెల్సీ నాగబాబుకు కేబినెట్ హోదా, నెలకు 3.80 లక్షల రూపాయల జీతభత్యాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది నూటికి నూరు శాతం ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ (లాభదాయక పదవి) కిందకు వస్తుంది కాబట్టి ఎమ్మెల్సీ నాగబాబు మీద అనర్హత వేటు పడుతుందని చెప్పుకొచ్చారు. నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఉండగానే మళ్లీ ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవి కేబినెట్ ర్యాంకుతో ఇవ్వడం, వేతనం పొందడం రాజ్యాంగ విరుద్ధమనేది కొందరి వాదన.. ఇదే అంశాన్ని ట్వీట్‌లో ప్రస్తావించారు.గతంలో జయాబచ్చన్‌పై ఇలాగే అనర్హత వేటు పడిందంటున్నారు. జయా బచ్చన్ గతంలో సమాజ్‌వాదీ పార్టీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్న సమయంలో.. మళ్లీ ఉత్తరప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ పదవి ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ (లాభదాయక పదవి) పరిధిలోకి వస్తుందని ఎన్నికల సంఘం పేర్కొంది. జయా బచ్చన్ రాజ్యసభ ఎంపీ పదవిపై మార్చి 2006లో అనర్హత వేటు పడింది. జయా బచ్చన్ మాత్రమే కాదు మరికొన్ని ఉదాహరణలు ఉన్నాయని చెబుతున్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఏ) ప్రకారం.. ఒక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి ప్రభుత్వం నుంచి వేతనం, ప్రతిఫలం వచ్చే మరో లాభదాయక పదవి (ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్)లో ఉండకూడదు. ఒకవేళ లాభదాయక పదవిని చేపడితే ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ పదవిపై అనర్హత వేటు పడే అవకాశం ఉంటుంది. ఈ రూల్‌నే ప్రధానంగా నాగబాబు విషయంలో ప్రస్తావిస్తున్నారు. అదే సమయంలో నాగబాబుపై అనర్హత వేటు పడకుండా ఏపీ ప్రభుత్వానికి మరో వెసులుబాటు కూడా ఉందనే వాదన వినిపిస్తోంది. ఇక్కడ మినహాయింపు చట్టాన్ని ప్రధానంగా గుర్తు చేస్తున్నారు. ఈ చట్టం ప్రకారం.. రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేకంగా చట్టం చేసి కొన్ని పదవులకు ఈ అనర్హత నుంచి మినహాయింపు ఇచ్చే అధికారం కూడా ఉందని కొందరు గుర్తు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛన్ల చెల్లింపు అనర్హతల తొలగింపు చట్టం, 1953 ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కార్పొరేషన్లు, సొసైటీలు, కమిటీల ఛైర్మన్ పదవులను ఈ మినహాయింపు జాబితాలో చేరుస్తుంది. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నాగబాబు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవిని.. అనర్హతల తొలగింపు చట్టం ప్రకారం.. మినహాయింపు పొందిన పదవిగా గుర్తించాల్సి ఉంటుంది. అప్పుడు న్యాయపరంగా ఎలాంటి చిక్కులు ఉండవనే మరో వాదన తెరపైకి వచ్చింది. రెండు పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు ఒక పదవికి మాత్రమే ఆర్థిక వేతనం తీసుకోవడం, రెండో పదవికి అలవెన్సులను కేవలం అధికారిక ఖర్చులకు మాత్రమే పరిమితం చేయొచ్చు. అప్పుడు లాభదాయక పదవి వివాదం రాకుండా చూడొచ్చు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాగబాబు పదవిని అనర్హతల తొలగింపు చట్టం పరిధిలోకి తీసుకొచ్చినా.. నిబంధనల ప్రకారం ఆర్థిక ప్రయోజనాల విషయంలో మార్పులు చేస్తే చట్టబద్ధమైన పదవిగా మారుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తావిస్తున్న అంశాలపై ఏపీ ప్రభుత్వం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# చిన్న శీను ఓపెనర్ మాత్రమే!

విజయనగరం, సెప్టెంబర్ 12, ఉత్తరాంధ్ర రాజకీయాల్లో వైఎస్ఆర్‌సీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. దీనికి క్షేత్రస్థాయి పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో దశాబ్దాల పాటు రాజకీయాన్ని శాసించిన ఉద్దండులైన సీనియర్ నేతలు సైతం ఇప్పుడు వైసీపీ జెండా మోసేందుకు వెనుకంజ వేస్తున్నారు. గత ఎన్నికల్లో అధికార దర్పం, అపరిమితమైన ఆర్థిక బలం, పటిష్టమైన యంత్రాంగం ఉండి కూడా దాదాపుగా ప్రతి నియోజకవర్గంలో 50 వేల ఓట్లకు పైగా భారీ వ్యత్యాసంతో ఓడిపోవడం సదరు నేతల ఆత్మవిశ్వాసాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. ఆ ఘోర పరాభవం తర్వాతే అనేకమంది సీనియర్లు సైలెంట్ అయిపోగా, మరికొందరు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు.ఉత్తరాంధ్ర సామాజిక సమీకరణాలను, ప్రజల ఆలోచనా ధోరణిని నిశితంగా పరిశీలిస్తే.. వైఎస్ఆర్‌సీపీ మళ్లీ పూర్వవైభవాన్ని పుంజుకోవడం దాదాపు అసాధ్యమనే భావన రాజకీయ వర్గాల్లో బలంగా నాటుకుపోయింది. దీంతో తమ సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పరిస్థితిని ముందే అంచనా వేసిన సీనియర్ నాయకులు ఒక వ్యూహాత్మక నిర్ణయానికి వచ్చారు. తాము ప్రత్యక్ష రాజకీయాల నుంచి గౌరవప్రదంగా రిటైర్మెంట్ ప్రకటించడం లేదా క్రియాశీల పాత్ర నుంచి తప్పుకోవడం ఒక మార్గమైతే.. తమ వారసులను, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని కూటమి పార్టీలైన టీడీపీ లేదా జనసేనలోకి పంపించడం మరో ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు.ముఖ్యంగా విజయనగరం, విశాఖ జిల్లాల్లో భారీ స్థాయిలో సాగుతున్న ఈ వలసలు కేవలం ఆరంభం మాత్రమే. స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రాదేశిక, పురపాలక వర్గాల్లో ఉనికి కాపాడుకోవడానికి స్థానిక నేతలు డిఫెన్స్‌లో పడ్డారు. వైసీపీ గుర్తుపై పోటీ చేస్తే గెలుపు అవకాశాలు శూన్యమని భావిస్తున్న వీరు, కూటమిలోని ఏ పార్టీ తలుపు తడితే ఆ పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నారు. అధికారంలో ఉన్న కూటమి మద్దతు లేకుండా క్షేత్రస్థాయిలో రాజకీయాలు చేయడం సాధ్యం కాదనే స్పష్టత రావడంతో, క్యాడర్ మొత్తం ఒక్కొక్కటిగా ఖాళీ అవుతోంది.పార్టీ కేంద్రీకృత నాయకత్వ శైలి, ఎన్నికల ఫలితాల తర్వాత కనీస దిశానిర్దేశం లేకపోవడం కూడా ఈ సీనియర్ల నిష్క్రమణకు వేగవంతం చేస్తోంది. ఏ రాజకీయ పార్టీకైనా క్షేత్రస్థాయి నాయకులే ఆయువుపట్టు. కానీ ఉత్తరాంధ్ర వ్యాప్తంగా అగ్రనేతల నుంచి క్షేత్రస్థాయి ప్రసిద్ధ ముఖాల వరకు అందరూ జెండా ఎత్తేస్తుండటంతో వైసీపీ పూర్తిగా దెబ్బతింది. రాబోయే స్థానిక పోరు ముగిసేనాటికి ఉత్తరాంధ్రలో వైఎస్ఆర్‌సీపీ బోర్డు తిప్పేయడం లేదా నామమాత్రపు స్థానానికి పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# వాల్తేరు డిపో వద్ద ఆర్టీసీ బస్సు పూర్తిగా దగ్ధం

విశాఖపట్నం: విశాఖ నగరంలో శనివారం తెల్లవారుజామున ఒక భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది నెల్లూరు నుంచి ప్రయాణికులతో విశాఖ పట్నం చేరుకున్న ఒక ఏపీఎస్ఆర్టీసీ (ంఖూఖీఅ) బస్సు వాల్తేరు డిపో సమీపంలో నిలిపి ఉంచగా ఆకస్మాత్తుగా మంటలు అంటుకుని నిమిషాల వ్యవధిలోనే పూర్తిగా దగ్ధ మైంది నెల్లూరు నుంచి సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఈ బస్సు విశాఖకు చేరు కుంది అనంతరం వాల్తేరు డిపో వెలుపల బస్సును నిలిపి ఉంచారు అయితే, శనివారం తెల్లవారు జామున ఒక్కసారిగా బస్సు ఇంజిన్ భాగం నుండి దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. బస్సు ఖాళీగా ఉన్న సమ యంలోనే ఈ ప్రమాదం జరగడంతో ఒక పెద్ద ముప్పు తప్పింది నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తానికి విస్తరించి వాహనం పూర్తిగా దగ్ధం అయ్యింది బస్సు తగల బడుతున్న విషయాన్ని గమనించిన స్థానికులు సిబ్బంది వెంటనే పోలీసుల కు,అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు ఘటనా స్థలానికి చేరు కున్న ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు ఆర్టీసీ ఉన్నతాధి కారులు,పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీ లించారు బస్సులో మంటలు చెలరేగడానికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేదా మరేదైనా సాంకేతిక లోపమా అనే కోణంలో పోలీసులు ఆర్టీసీ సాంకేతిక విభాగం అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఈ ప్రమాదం లో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం తో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# కేసీఆర్ పై షాద్ నగర్ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన దానం నాగేందర్

హైదరాబాద్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేసిఆర్ పై చేసిన వ్యాఖ్యలను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖండించారు. తక్షణమే కేసీఆర్ కి క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలు ఈ రాష్ట్రానికి అవసరం ఉందని , ఆయన అనుభవం ప్రజలకు అందించాలని అన్నారు. కేసీఆర్ చనిపోవాలని ఓ ఎమ్మెల్యే కోరుకోవడం... ఆయన స్థాయికి ఆ మాటలు మాట్లాడటం సబబుకాదన్నారు. రాజకీయంగా ఉన్నప్పుడు రాజకీయంగానే మాట్లాడాలే కానీ వ్యక్తిగతంగా చనిపోవాలి అని కోరుకోవడం దారుణం అన్నారు. కేసీఆర్ నిండునూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని తాను భగవంతుడుని కోరుకుంటున్నట్లు చెప్పారు. కేసీఆర్ గురించి చెడు కోరుకుంటే , తమకే చెడు జరుగుతుందన్నారు. అలాగే స్పీకర్ తల్లిని అవమానకరంగా మాట్లాడిన ఎమ్మెల్సీ ఆయనకు క్షమాపణలు చెప్పాలని దానం సూచించారు.

# వివాదాల్లో సెలబ్రిటీ ...

హైదరాబాద్, సెప్టెంబర్ 12, పేరుకు పేరు.. డబ్బుకు డబ్బు.. ప్రతిష్టకు ప్రతిష్ట.. గౌరవానికి గౌరవం.. ఇంకా చాలా .. వీటన్నింటినీ మన సమాజం వీళ్లకు భారీగానే ఇచ్చింది. పేరూ ఊరూ తెలియకపోయినప్పటికీ నెత్తిన పెట్టుకుంది. సెలబ్రిటీ అనే హోదా ఇచ్చింది. కానీ ఎంతో ఇచ్చిన సమాజానికి వీళ్ళు రిటర్న్ గిఫ్ట్ ఏమిచ్చారో తెలుసా.. సెలబ్రిటీలు వివాదాలలో చిక్కుకోవడం మన తెలుగు రాష్ట్రాల్లో కొత్త కాదు. కాకపోతే గతంలో మీడియా ఈ స్థాయిలో లేదు కాబట్టి వాళ్ల గురించి అంతగా తెలిసేది కాదు. కానీ ఇప్పుడు సోషల్ మీడియా బలంగా ఉంది. ఇలాంటప్పుడు సెలబ్రిటీలు జాగ్రత్తగా ఉండాలి. ఎంతో ఇచ్చిన సమాజం పట్ల అప్రమత్తంగా ఉండాలి. తాము చేసే అడుగులను సమాజం జాగ్రత్తగా గమనిస్తోంది అనే సోయి ఉండాలి. ఇది లేకపోతే సెలబ్రిటీలు బొక్కా బోర్లా పడడం ఖాయం. అలా బొక్కా బోర్లా పడి పరువు పోగొట్టుకున్న సెలబ్రిటీల జాబితా ఇప్పుడు ఏంటో చూద్దాం. గతంలో సినిమాలలో నటించేవారిని మాత్రమే సెలబ్రిటీలుగా పరిగణించేవారు. కానీ ఇప్పటి కాలంలో టెలివిజన్.. గాయకులు.. డ్యాన్సర్లు.. సోషల్ మీడియాలో ప్రభావం చూపించగలిగే వారిపై మన సమాజం సెలబ్రిటీ ముద్ర వేసింది. వారందరికీ ఎన్నో రకాలుగా మన సమాజం చేయూత అందిస్తూనే ఉంది. కాకపోతే వారు సమాజం నుంచి భారీగా స్వీకరించి.. చివరికి ఏదో ఒక వివాదంలో చిక్కుకొని పరువు పోగొట్టుకుంటున్నారు.

మంగ్లీ

తెలుగు జానపద.. సినీ గాయనిగా.. టెలివిజన్ యాంకర్ గా.. విలక్షణమైన గొంతుతో.. సంప్రదాయ బంజారా దుస్తులు ధరించి.. ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో తెలుగు రాష్ట్రాలలో విశేషమైన గుర్తింపు పొందారు మంగ్లీ. ఈమె అసలు పేరు సత్యవతి రాథోడ్. జూన్ 10, 1994 లో అనంతపురం జిల్లా గుత్తి మండలం బచ్చినపల్లి తండాలో ఒక సాధారణ నిరుపేద బంజారా కుటుంబంలో జన్మించారు ప్రాథమిక విద్యను తండాలో పూర్తి చేశారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. ఆ సమయంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆమెలో ప్రతిభను గుర్తించి సంగీతం నేర్చుకునేందుకు ఆర్థిక సహాయం అందించింది. బతుకమ్మ, బోనాలు, సంక్రాంతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, ఉగాది, సమ్మక్క సారక్క వంటి ప్రత్యేక సందర్భాలలో ఆమె పాడిన పాటలు యూట్యూబ్ లో సంచలనం సృష్టించాయి. టాలీవుడ్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలలో ఆమె పాటలు పాడారు. అలవైకుంఠపురం అనే సినిమాలో రాములో రాములా.. పుష్ప.. బలగం.. ది ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో ఆమె పాడిన పాటలు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చాయి. తెలుగులోనే కాకుండా.. కన్నడలో కూడా ఆమె పాటలు పాడారు 2021లో మాస్ట్రో.. 2018లో శైలజా రెడ్డి అల్లుడు.. 2020లో గువ్వా గోరింక అనే సినిమాలలో ఆమె నటించారు. 2020లో తెలంగాణ ప్రభుత్వం ఆమెకు ఉత్తమ జానపద కళాకారిణి అనే పురస్కారం అందించింది. సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్.. ఐఫా ఉత్సవం అవార్డులను ఆమె సొంతం చేసుకున్నారు.. 2022లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమెను తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ఎస్వీబీసీ ఛానల్ ప్రత్యేక సలహాదారుగా నియమించింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ మంగ్లీ 2026 ఏప్రిల్ నెలలో సుమారు 200 కోట్ల మైక్రో ఫైనాన్స్ కుంభకోణానికి సంబంధించిన వివాదంలో కూరుకుపోయారు. అయితే ఇందులో తనకు.. తన కుటుంబానికి ఎటువంటి ప్రమేయం లేదని మంగ్లీ వివరించారు. ఇందులో రమావత్ మధు అనే వ్యక్తి ఇంట్లో ఒకపూట భోజనం చేసినందుకు తనను ఇబ్బంది పెట్టారని.. రకరకాల ఆరోపణలు చేశారని ఆమె వాపోయారు. దీని వెనక ఎవరి పాత్ర ఉంది.. ఎవరి చేయి ఉంది అనే విషయం పక్కన పెడితే మంగ్లీ తీవ్రమైన వివాదంలో కూరుకుపోయారు. ఇన్ని రోజులపాటు సంపాదించుకున్న మంచి పేరును పోగొట్టుకోవాల్సి వచ్చింది..

మాధురి రాథోడ్

తెలంగాణ ప్రాంతానికి చెందిన ఈమె ప్రముఖ జానపద నృత్య కారిణిగా పేరు తెచ్చుకుంది. ఇటీవల మరో ఫోక్ డాన్సర్ ఈశ్వర్ సాయితో కలిసి ఉన్నప్పుడు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది. ఈశ్వర్ సాయి భార్య వేములవాడలో మాధురి రాథోడ్.. ఈశ్వర్ సాయిని పట్టుకుంది. ఈశ్వర్ సాయి.. మాధురి రాథోడ్ ఒకే గదిలో ఉండగా ఈశ్వర్ సాయి భార్య శరణ్య వారిద్దరిని పట్టుకున్నట్టు ఒక వీడియో సోషల్ మీడియాలో ఇప్పటికీ సంచలనం సృష్టిస్తోంది. ఈశ్వర్ సాయి భార్య శరణ్య తన మీద ఆకారణంగా దాడి చేసి బూతులు తిట్టిందని.. తన ఐఫోన్ లాక్కుని వెళ్లిందని.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిందని మాధురి మొదట వేములవాడ పోలీసులను ఆశ్రయించింది. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని ఈశ్వర్ సాయి మోసం చేశాడని మాధురి రాథోడ్ హైదరాబాదులో నార్సింగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.కేసు పెట్టి రోజులు అవుతున్నప్పటికీ ఈశ్వర్ సాయిని పోలీసులు అరెస్ట్ చేయకపోవడం పట్ల.. మాధురి ఆగ్రహం వ్యక్తం చేసింది. తనకు న్యాయం జరగడం లేదని మనస్థాపంతో హైదరాబాదులోని పుప్పాలగూడలో తన ఇంట్లో ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను కాపాడారు. మాధురి రాథోడ్.. ఈశ్వర్ సాయి మధ్య ఏం జరిగిందో తెలియదు గానీ.. మొతానికి ఈ వివాదం ద్వారా మాధురి రాథోడ్ చాలావరకు అవకాశాలను కోల్పోయినట్టేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు తనకు న్యాయం జరగాలని మాధురి రాథోడ్ ఇప్పటికి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూనే ఉంది.

ఈశ్వర్ సాయి

కేవలం మాధురి రాథోడ్ మాత్రమే కాకుండా ఈశ్వర్ సాయి కూడా ఈ వివాదంలో పీకలలోతు కూరుకుపోయాడు. బాసింగ బలాలు అనే పాట ద్వారా ఏ స్థాయిలో అయితే గుర్తింపు తెచ్చుకున్నాడో .. మాధురి రాథోడ్తో రెడ్ హ్యాండెడ్ గా దొరికి అదే స్థాయిలో తన పరువు పోగొట్టుకున్నాడు. ఇప్పట్లో అతడు ఫోక్ సాంగ్స్ లో కనిపించడం దాదాపు అసాధ్యం. ఎందుకంటే ఇప్పటికే అతడు మాధురి రాథోడ్ పోలీసులకు చేసిన ఫిర్యాదులు నేపథ్యంలో అజ్ఞాతంలో ఉన్నాడు. ఒకవేళ అతడు బయటికి వస్తే పోలీసులు అరెస్ట్ చేస్తారు. బెయిల్ మీద బయటకు వచ్చినప్పటికీ ఒకప్పటిలాగా ఈశ్వర్ సాయికి సొసైటీలో గౌరవం ఉండదు. పైగా ప్రొడ్యూసర్లు కూడా ముందుకు రారు.

మధుప్రియ

తెలంగాణ ఉద్యమంలో పాటలు పాడి ఒక్కసారిగా గుర్తింపు తెచ్చుకుంది మధుప్రియ. ఆడపిల్లనమ్మా నేను ఆడపిల్లనంటూ పాడిన ఒక పాట ఆమెకు తిరుగులేని స్థాయిని అందించింది. అయితే ఆమె కాళేశ్వరం ఆలయంలో గర్భగుడిలో ఒక ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ షూటింగ్ చేయడం తీవ్రమైన వివాదానికి దారి తీసింది. సాధారణంగా కాళేశ్వరం ఆలయంలో గర్భగుడిలోకి మొబైల్ ఫోన్లు.. కెమెరాలకు అనుమతి ఉండదు. అలాంటిది మధుప్రియ బృందం ఏకంగా కెమెరాలతోనే గర్భగుడిలో షూటింగ్ చేయడం పట్ల హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బిజెపి నాయకులు కూడా తీవ్రస్థాయిలో ఆమె మీద మండిపడ్డారు. మరోవైపు నాడు మధుప్రియ చేసిన పనికి ఆలయ పూజారికి దేవాదాయ శాఖ అధికారులు నోటీసులు కూడా జారీ చేశారు. మధుప్రియ 2015లో తన తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా శ్రీకాంత్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. అప్పట్లో ఈ వ్యవహారం మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. వివాహం జరిగిన కొద్ది రోజులకే తన భర్త శ్రీకాంత్ అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని మధుప్రియ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయి. చివరికి పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. ఆ తర్వాత వారిద్దరూ విడాకులు తీసుకున్నారు.

మరోవైపు ఇటీవల రేవంత్ రెడ్డి పై కూడా మధుప్రియ సంచలన వ్యాఖ్యలు చేసింది. తాను కేవలం కేసీఆర్ కు మాత్రమే పాటలు పాడతానంటూ వ్యాఖ్యానించింది. దీని పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలా సొసైటీలో ఎంతో పేరు తెచ్చుకొని.. మంచి స్థానంలో ఉన్న సెలెబ్రిటీలు ఏదో ఒక వివాదంలో చిక్కుకొని.. మొత్తానికి తమ స్థాయిని కోల్పోయారు. గౌరవాన్ని తగ్గించుకున్నారు. అందువల్లే ఇప్పుడున్న సెలబ్రిటీలకు.. సెలబ్రిటీగా మారబోతున్న వాళ్లకు వీళ్ళు ఎప్పటికీ ఒక గుణపాఠం లాగా మిగిలిపోతారు.

## లారీని ఢీకొన్న బస్సు..క్లీనర్ మృతి



ఏలూరు చింతలపూడి మండలం యండపల్లి సమీపం లో గ్రీన్ ఫీల్డ్ హైవే పై ప్రైవేట్ ట్రావెల్ (ంఖ39చిఖీ3178) బస్సు కు ప్రమాదం జరిగింది. ఆగిఉన్న లారీని (ఐం56.8893) బస్సు ఢీకొంది. ఘటనలో ఒకరు మృతిచెందారు. పదిహేను మందికి పైగా గాయలు అయినట్లు సమాచారం. బస్సు హైదరాబాద్ నుండి విజయనగరం వెళ్తున్నట్లు ప్రయాణికులు తెలిపారు. మృతడు బస్సు క్లీనర్ గా గుర్తించారు. చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్ ఐ సతీష్ ఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జీఓ నెంబర్ 97 రద్దు కొనసాగుతున్న పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసన




సికింద్రాబాద్ జీఓ నెంబర్ 97 రద్దును కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా పొలిటెక్నిక్ కాలశాల విద్యార్థులు చేస్తున్న నిరసన నేటికి 26వ రోజుకు చేరుకుంది. సికింద్రాబాద్ లోని పాలిటెక్నిక్ కాలశాల విద్యార్థులు జీఓ.97 రద్దును ఆంగ్ల అక్షరాలతో సూచిస్తూ బైఠాయించి వినూత్నంగా నిరసన తెలిపారు. తమ పుస్తకాల బ్యాగ్ లను మధ్యలో బతుకమ్మల మాదిరిగా ఉంచి చుట్టూ తిరుగుతూ, శక్తి స్కీం కు వ్యతిరేకంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ ఉద్యమాన్ని చేపట్టి 25రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రావడం లేదని, తమ బవిష్యత్తుతో ఆటలాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుండి తప్పకుండా సానుకూల స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విజయవాడలో భారీ వర్షం

విజయవాడ నగరంలో శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. గాంధీనగర్, సత్యనారాయణ స్వామి ప్రాంతాల్లో రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లడంతో మురుగునీరు రోడ్లపైకి చేరింది. రోడ్లు జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్కు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ పనుల కోసం బయటకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది. భారీ వర్షం కారణంగా రోడ్లపై నీటి మట్టం పెరగడంతో ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుంచి భారీ ఉరుములు, మెరుపులు, పిడుగుల శబ్దాలతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

## తిరుమల సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఆహ్వానించింది. ఈ మేరకు టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు మెంబర్లు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, జానకిదేవీ, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర సీఎం చంద్రబాబు ని కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీటీడీ వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఛైర్మన్, ఈవోలతో సీఎం చంద్రబాబు చర్చించారు.

## రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి నారాయణ సమీక్ష

అమరావతి రాయపూడి లోని సి ఆర్ డి ఏ కార్యాలయంలో జరిగిన రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి నారాయణ సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమానికి ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాల కృష్ణా రెడ్డి,చీఫ్ ఇంజినీర్లు,నిర్మాణ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఐకానిక్ భవనాల నిర్మాణంపై ప్రధానంగా చర్చ జరిగింది.జీఏడీ టవర్, హెచ్వోగఅ టవర్లు , అసెంబ్లీ నిర్మాణ పనుల పురోగతిని మంత్రికి అధికారులు వివరించారు. ఐదు టవర్ల కు స్టీల్ డయాగ్రిడ్ నిర్మాణం వేగంగా జరుగుతుందని అధికారులు వివరించారు. అసెంబ్లీ నిర్మాణంలో కీలకమైన స్పైర్(ఎత్తైన శిఖరం) నిర్మాణ పనులు వారం రోజుల్లో మొదలు పెడుతున్నట్లు నిర్మాణ సంస్థ ప్రతినిధులు తెలిపారు. రెండేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం పూర్తి చేసేలా పనులు వేగంగా చేయాలని మంత్రి నారాయణ సూచించారు.

## ఫైళ్ల క్లియరెన్స్ లో అచ్చెన్న ఫస్ట్... లాస్ట్ పయ్యావుల

విజయవాడ, సెప్టెంబర్ 12మంత్రులతో పాటుగా అధికారులు ఫైళ్లన్నీ త్వరగా, అదే రోజు క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో తేల్చి చెప్పారు. మంత్రుల విషయానికి వస్తే.. ఈ–ఫైళ్ల క్లియరెన్స్లో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు మొదటి స్థానంలో నిలిచారని చంద్రబాబు ప్రశంసించారు. అచ్చెన్నాయుడు ఫైళ్ల పరిష్కారంలో వేగంతో పాటు స్పష్టత, పారదర్శకత, సామర్థ్యానికి ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అచ్చెన్నాయుడు తర్వాత రెండో స్థానంలో నిమ్మల రామానాయుడు, మూడో స్థానంలో బీసీ జనార్దన్ రెడ్డి, నాలుగో స్థానంలో ఎన్ఎండీ ఫరూక్, ఐదోస్థానంలో టీజీ భరత్ ఉన్నారని తెలిపారు. చివరి రెండుస్థానాల్లో మంత్రులు మండిపల్లి రాంప్రసాద్రెడ్డి, పయ్యావుల కేశవ్ ఉన్నారు.ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు మంత్రులు ఫైల్స్ క్లియర్ చేసేందుకుఎంత సమయం తీసుకున్నారనే వివరాలతో మంత్రులకు ర్యాంకులను ప్రకటించారు. మంత్రి అచ్చెన్నాయుడు సగటున గంటా 51 నిమిషాలకు ఒక ఫైల్ చొప్పున క్లియర్ చేశారు. ఒక్కో ఫైల్ క్లియర్ చేయడానికి గరిష్ఠంగా ఆరేడు రోజులకు పైన సమయం తీసుకున్న మంత్రులు చివరి స్థానాల్లో ఉన్నారు. ఈ మేరకు జూన్ 9 నుంచి సెప్టెంబర్ 9 వరకు క్లియర్ చేసిన ఫైల్స్ ప్రకారం మంత్రుల ర్యాంకుల వివరాలు ఇలా ఉన్నాయి.అచ్చెన్నాయుడు 675 ఫైళ్లను క్లియర్ చేయగా.. ఒక్కో ఫైల్కు గంటా 51 నిమిషాలు సమయం తీసుకుని మొదటి స్థానంలో ఉన్నారు. నిమ్మల రామానాయుడు 410 ఫైళ్లు క్లియర్ చేశారు.. ఆయను ఒక్కో ఫైల్కు 6 గంటల 30 నిమిషాల సమయం తీసుకుని రెండో స్థానంలో నిలిచారు. మూడో స్థానంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి 148 ఫైళ్లను క్లియర్ చేసి ఒక్కో ఫైల్కు 6 గంటల 52 నిమిషాల సమయం తీసుకున్నారు. నాలుగో స్థానంలో ఎన్ఎండీ ఫరూక్ 275 ఫైల్స్ క్లియర్ చేశారు.. ఒక్కో ఫైల్కు 15 గంటల ఒక నిమిషం సమయం పట్టింది. ఐదో స్థానంలో టీజీ భరత్ 238 ఫైల్స్, ఒక్కో ఫైల్కు 19 గంటల 51 నిమిషాలు.. ఆరో స్థానంలో పొంగూరు నారాయణ 643 ఫైళ్లు.. ఒక్కో ఫైల్కు 20 గంటల 39 నిమిషాలు.. ఏడో స్థానంలో కొలుసు పార్థసారథి 80 ఫైళు ,, ఒక్కో ఫైల్కు ఒకరోజు 47 నిమిషాలు.. ఎనిమిదో స్థానంలో డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి 131 ఫైళ్లు, ఒక్కో ఫైల్కు ఒకరోజు 3 గంటల 32 నిమిషాలు.. 9వ స్థానంలో మంత్రి లోకేష్ 1166 ఫైళ్లు, ఒక్కో ఫైల్కు ఒకరోజు 7 గంటల 43 నిమిషాలు.. 10వ స్థానంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ 773 ఫైళ్లు, ఒక్కో ఫైల్కు ఒకరోజు 9 గంటల 8 నిమిషాల సమయం పట్టింది.ఇక 11వ స్థానంలో సత్యకుమార్ యాదవ్ 468 ఫైళ్లు, ఒక్కో ఫైల్కు ఒక రోజు 16 గంటల 55 నిమిషాలు.. 12వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ 148 ఫైళ్లు, ఒక్కో ఫైల్కు ఒక రోజు18 గంటల 59 నిమిషాలు.. 13వ స్థానంలో ముఖ్యమంత్రి కార్యాలయం 1542 ఫైళ్లు, ఒక్కో ఫైల్కు ఒక రోజు 20 గంటల 5 నిమిషాలు.. 14వ స్థానంలో గొట్టిపాటి రవికుమార్ 134 ఫైళ్లు, ఒక్కో ఫైల్కు ఒక రోజు 20 గంటల 5 నిమిషాలు.. 15వ స్థానంలో కొండపల్లి శ్రీనివాస్ 45 ఫైళ్లు, ఒక్కో ఫైల్కు రెండు రోజుల 5 గంటల 3 నిమిషాలు.. 16వ స్థానంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 612 ఫైళ్లు, ఒక్కో ఫైల్కు 2 రోజుల 15 గంటల 29 నిమిషాలు.. 17వ స్థానంలో గుమ్మిడి సంధ్యారాణి 119 ఫైళు ,, ఒక్కో ఫైల్కు 2 రోజుల 20 గంటల 41 నిమిషాల సమయం పట్టింది. ఇక 18వ స్థానంలో నాదెండ్ల మనోహర్, 19వ స్థానంలో కందుల దుర్గేష్, 20 స్థానంలో వంగలపూడి అనిత, 21వ స్థానంలో ఆనం రామనారాయణరెడ్డి, 22వ స్థానంలో ఎస్ సవిత, 23వ స్థానంలో కొల్లు రవీంద్ర, 24వ స్థానంలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, 25వ స్థానంలో పయ్యావుల కేశవ్ నిలిచారు.

## తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

హైదరాబాద్ శనివారం నాడు తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ నిర్వహించింది. ముఖ్యమంత్రి పాత్రలో తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యవహరించారు.

తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి కాళేశ్వరం ప్రాజెక్టు ఇందిరా గాంధీ కట్టింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాము. ఏ సంవత్సరం వంద రోజులో మేము చెప్పలేదు కదా. ఢిల్లీ వాళ్ళతో మాకుండే ఇబ్బందులు మాకు ఉన్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలని మేము చూశాము. రైతాంగం ఎప్పటి నుంచో ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీకి పోతే మమ్మల్ని చూసేవాడే లేడు. మా బాధలు మాకే ఉన్నాయని అన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని కాలు కోల్పోయిన యువకుడు

ట్రాక్టర్ డీ కొట్టి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడగా వారిలో ఓ యువకుడు కాలు ను కోల్పోయాడు. శనివారం ఉదయం బి.కొత్తకోట మండలంలో జరిగిన ఘటనపై బాధితుల కుటుంబీకుల కథనం.. నాయిని బావి పంచాయితీ, కమ్మోల్లపల్లి కు చెందిన రాజేంద్ర (23), కాయలోల్లపల్లి కు చెందిన హరికృష్ణ (28) లు బైకులో కురబలకోట మండలంలోని అంగళ్లు గొర్రెల సంతకు బయలుదేరారు. స్కూటర్ మార్గమధ్యంలోని నాయిని బావి కోళ్ల ఫారం వద్దకు రాగానే ట్రాక్టర్ డీ కొట్టి హరికృష్ణ కాలు రెండుగా విరిగిపోయింది. అలాగే రాజేంద్ర స్వల్పంగా గాయపడడంతో క్షతగాత్రులను 108లో హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# రోడ్డు సమస్య కోసం రోడ్డెక్కిన ప్రజలు

## పరిగి లక్నాపూర్ రోడ్డు సమస్య పరిష్కరించాలంటూ గ్రామస్తుల

## పాదయాత్ర గ్రామ సర్పంచ్ అరెస్ట్

పరిగి లక్నాపూర్ రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలువురు గ్రామాల.. ప్రజలు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు ఇతర గ్రామస్తులు మద్దతు పలికారు. రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలుమార్లు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పరిగి మండలం మిట్టకొడూర్, లక్నాపూర్, గోవిందాపూర్, చిగురాలపల్లి, కిష్టమ్మ గుడి తాండా, తదితర గ్రామాల ప్రజలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. రహదారిపై గుంతలు ఏర్పడి వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు స్పందించి పరిగి?లక్నాపూర్ రోడ్డును వెంటనే అభివృద్ధి చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పరిగి పోలీసులు పాదయాత్ర చేస్తున్న వారిని అడ్డుకొని పాదయాత్ర చేస్తే సమస్య పరిష్కారం కాదని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తే పరిష్కారమవుతుందని పోలీసులు తెలిపిన వినకుండా గంటపాటు చిగురాళ్లపల్లి గేటు సమీపంలో ధర్నా చేపట్టారు.

ఈ ధర్నాలో కొంతమంది ప్రతిపక్ష నాయకులతో పాటు పోలీసులకు మధ్య కొంత సేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు వారందరిని సముదాయించి అక్కడి నుంచి పంపించగా వారందరూ బైకు ర్యాలీగా పరిగి కి వెళ్ళిపోయారు. గ్రామ సర్పంచ్ ను తెల్లవారుజామునే ర్యాలీకి ముందే అరెస్ట్ చేసి పరిగి పోలీస్ స్టేషన్కు తరలించారు పోలీసులు.

# అల్పపీడనం....

# రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు

దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాలపై కేంద్రీకృతమై ఉన్న అల్పపీడనం ఇది రాబోయే 24 గంటల్లో పశ్చిమ – వాయువ్య దిశగా దక్షిణ ఛత్తీస్‌గఢ్,విదర్భ మీదుగా కదిలే అవకాశందీని ప్రభావంతో నేడు, రేపు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు ఉత్తరాంధ్ర తీరంలో గంటకు 50–60 కి.మీ., దక్షిణ కోస్తా తీరం వెంబడి 40–50 కిమీ వేగంతో బలమైన గాలులు నేడు ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణకోస్తాలో మోస్టరు వర్షాలు కురిసే అవకాశం ఇవాళ శ్రీకాకుళం జిల్లాలో మోస్తరు నుంచి భారీవర్షాలువిజయనగరం,మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలుఅనకాపల్లి,కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలుకురిసే అవకాశంతూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

# ఇందుకూరులో ఘనంగా శ్రీకృష్ణుడి అన్నసంతర్పణ



దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో శ్రీకృష్ణుడి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది.శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఆలయ కమిటీ ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.సుమారు 2000 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు కలిసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.భక్తులకు పులిహోర, అన్నం, కూరలతో కూడిన ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఏటా ఇలాంటి అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# మృతదేహాన్ని ముక్కలుగా నరికి అడవిలో

# పారేసిన యువకుడు



హనుమకొండ జిల్లా హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన మహిళ అదృశ్యం కేసు దారుణ హత్యగా తేలింది. బళ్లారి జిల్లా గుడుదూరుకు చెందిన కార్ డ్రైవర్, రైతు వొద్దిరాజుల బసవరాజ్ అనే యువకుడు తౌటం స్వప్న ను హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడిని శు క్రవారం అంబాల–కమలాపూర్ రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అదుపులోకి తీసుకుని, విచారణ అనంతరం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం.. హసన్‌పర్తి పరిధికి చెందిన స్వప్న మే 15న అదృశ్యమైంది. ఆమె తండ్రి అమంచ రాజేందర్ ఫిర్యాదు మేరకు మే 31న హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బి.సుజిత్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు కొనసాగించగా స్వప్న అదృశ్యం వెనుక హత్య జరిగినట్లు పోలీసులు గుర్తించారు.బసవరాజ్‌తో స్వప్నకు పరిచయం ఉండేదని, తనను పెళ్లి చేసుకోవాలని ఆమె అతడిపై ఒత్తిడి తెచ్చినట్లు పోలీసులు తెలిపారు. పెళ్లి చేసుకోకపోతే తమకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను బయటపెడతానని స్వప్న హెచ్చరించడంతో బసవరాజ్ భయాందోళనకు గురయ్యాడని పేర్కొన్నారు. ఈ క్రమంలో పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను బళ్లారికి రప్పించాడు. అక్కడ గావి సిద్ధేశ్వర ఆలయం సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి పీక పిసికి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.అనంతరం మరుసటి రోజు రాత్రి మటన్ కత్తితో మృతదేహాన్ని ముక్కలుగా నరికి అటవీ ప్రాంతంలో పడేశాడని, తన రక్తపు మరకలు ఉన్న దుస్తులను పెట్రోల్‌తో తగులబెట్టాడని చెప్పారు. స్వప్న ఫోన్‌ను చెరువులో పడేసినట్లు నిందితుడు విచారణలో అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు.శుక్రవారం అంబాల–కమలాపూర్ రోడ్డులో హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ.మహేందర్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బసవరాజ్ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో పోలీసులు అతడిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో స్వప్న హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అతడి వద్ద నుంచి రియల్‌మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై బీఎన్ఎస్ సెక్షన్లు 103, 238 కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కేసును చాకచక్యంగా ఛేదించిన హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ.మహేందర్, ఎస్ఐలు సుజిత్, రవి, దేవేందర్, ఏఏఓ సల్మాన్ పాషా, పోలీస్ సిబ్బంది బావ్‌సింగ్, తిరుపతి, సుమన్, సోమన్న, పూర్ణచారి, నవీన్‌లను ఉన్నతాధికారులు అభినందించారు

# మట్టి గణపయ్యలతో విద్యార్థుల

# ఆగమనం వేడుకలు

ఫిలింనగర్ వినాయక నగర్ బస్తిలో ఉన్న స్వాన్ మోడల్ స్కూల్ విద్యార్థుల వినాయక ఆగమనం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రకృతికి మేలు చేసే విధంగా పాఠశాలలోనే విద్యార్థులు మట్టి, పిండి, వివిధ రకాల వస్తువులతో తయారుచేసిన గణనాధులతో ర్యాలీ నిర్వహించి ఆగమనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ హరి ప్రసాద్, కరస్పాండెంట్ వాసు మాట్లాడుతూ పిఓపి విగ్రహాల వల్ల ప్రకృతికి జరుగుతున్న నష్టాన్ని విద్యార్థులకు వివరించి ఇకో ఫ్రెండ్లీ గణనాథులను తమ పాఠశాలలోని విద్యార్థులకు తయారు చేయించినట్లు తెలిపారు. ఈ విగ్రహాలని తొమ్మిది రోజులపాటు విద్యార్థులు తమ నివాసాలు పూజలు నిర్వహించి నిమజ్జనం చేస్తారని వారు వెల్లడించారు.


# గురువాయూరప్పను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

## వేకువజామున పవిత్ర నిర్మాల్య సేవ

## తైలాభిషేకం, వాకచార్థు, శంఖాభిషేకం సేవల్లో పాల్గొన్న

## ఉప ముఖ్యమంత్రి





కేరళం రాష్ట్రం, త్రిస్సూర్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గురువాయూర్ శ్రీ బాలకృష్ణుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయంలో అత్యంత పవిత్ర సేవగా భావించే వేకువజాము నిర్మాల్య దర్శనంలో ఆయన పాల్గొన్నారు. ముందురోజు చేసిన అలంకరణతో స్వామిని చేసుకునే తొలి దర్శనాన్ని నిర్మాల్య సేవగా పిలుస్తారు. ఈ సేవ కోసం శనివారం ఉదయం వేకువజామున 3 గంటలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు గురువాయూర్ ఆలయానికి చేరుకున్నారు. దాదాపు 30 నిమిషాలపాటు ఈ విశిష్ట సేవలో పాల్గొని తరించారు. అంతకు ముందు గురువాయూర్ చేరుకున్న పవన్ కళ్యాణ్ కి ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. దక్షిణ ముఖద్వారం నుంచి ఆలయం లోపలికి ప్రవేశించిన ఆయన, స్వామి నిర్మాల్య దర్శనం చేసుకున్నారు. గర్భాలయంలో మూలవిరాట్టుకి నిర్వహించే ప్రత్యేక కైంకర్యాలు అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించారు.

స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ

నిర్మాల్య దర్శనానంతరం సంప్రదాయం ప్రకారం నువ్వుల నూనెతో తైలాభిషేకం చేస్తారు. శంభాభిషేకం, వాకచార్థు సేవలు నిర్వహిస్తారు. స్వామి వారికి ముందు రోజు అలంకరించిన గంధాన్ని తొలగించి అభ్యంగన స్నానం చేయించే అద్భుత సేవ గురించి ఆలయ అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పవన్ కళ్యాణ్ పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం నైరుతిలో ఉన్న వినాయకుడిని దర్శించుకుని, ఆలయ ఆచారాలను అనుసరిస్తూ గుడి వెనుక భాగంలో సాష్టాంగం చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయస్వామి, అనంత పద్మనాభ స్వామి, భగవతి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురువాయూర్ ఆలయ ప్రదక్షణలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గురువాయూర్ మేల్ శాంతితోపాటు ఇతర ప్రధాన అర్చకులు పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించి, స్వామివారి కళభం, తదితర ప్రసాదాలు అందజేశారు. పవన్ కళ్యాణ్ కి ఆయుర్వేద థెరపీ చేసిన వైద్యులు ఆయనతోపాటు గురువాయూర్ శ్రీ బాలకృష్ణ స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# చిప్పాడలో తప్పిన ముప్పు

# రోడ్డుపై బోల్తా పడిన భారీ ఇసుక లారీ

చిప్పాడ: చిప్పాడ సమీప ప్రధాన రహదారిపై శనివారం ఒక భారీ ఇసుక లారీ ఒక్క సారిగా అదుపుతప్పి బోల్తా పడింది లారీ లోడుతో వేగంగా వెళ్తుండగా ఒక్క సారిగా వాహనం అదుపు తప్పడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లారీ బోల్తా పడిన సమయంలో రహదారిపై ఇసుక పూర్తిగా కుప్పలుగా పేరుకు పోయింది ప్రమాదం జరిగిన సమయంలో లారీ క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్, క్లీనర్‌లకు స్వల్ప గాయా లయ్యాయి. అదృష్టవ శాత్తూ ఆ సమయంలో రహదారిపై ఇతర వాహనాలు ఏవీ పక్కన లేకపోవడంతో పెద్ద ప్రాణా పాయం తప్పింది ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్,క్లీనర్ లను బయటకు తీసి చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి ప్రస్తుతం సురక్షితంగానే ఉన్నట్లు తెలుస్తోంది భారీ లారీ రోడ్డుకు అడ్డంగా బోల్తా పడటంతో పాటు,టన్నుల కొద్దీ ఇసుక రోడ్డుపై పడి పోవడంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహన దారులకు తీవ్ర అంత రాయం ఏర్పడింది సుమారు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచి పోయాయి సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు భారీ క్రేన్ల సహాయంతో బోల్తా పడిన లారీని పక్కకు తొల గించేందుకు రహదారిపై ఉన్న ఇసుకను శుభ్రం చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించేందుకు చర్యలు ముమ్మరం చేశారు అతివేగం, బ్రేక్ ఫెయిల్యూర్లే కారణమా?ప్రాథమిక సమాచారం ప్రకారం ఇసుక లారీలు మితిమీరిన వేగం తో ప్రయాణించడం లేదా అకస్మాత్తుగా బ్రేకులు ఫెయిల్ అవ్వడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బాలాపూర్ నుంచి చార్మినార్ వరకు తెలంగాణ

# విమోచన దినోత్సవ జైత్రయాత్ర




హైదరాబాద్: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బాలాపూర్ శివాజీ చౌక్ నుంచి చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి ఆలయం వరకు జైత్రయాత్ర ప్రారంభమైంది. కోర్టు అనుమతి లభించడంతో బీజేపీ నాయకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో జైత్రయాత్రను ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.సుమారు 3 వేల బైకులతో జైత్రయాత్ర ప్రారంభమైంది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, హిందూ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గతంలో జైత్రయాత్ర నిర్వహించే సమయంలో పోలీసులు అడ్డుకుని అందెల శ్రీరాములు యాదవ్‌ను అరెస్టు చేసి, అనుమతి లేదంటూ యాత్రను భగ్నం చేశారని నిర్వాహకులు తెలిపారు.ఈసారి కోర్టు అనుమతితో జైత్రయాత్ర నిర్వహించడంతో బీజేపీ శ్రేణులు, హిందూ సంఘాల ప్రతినిధుల్లో ఉత్సాహం నెలకొంది.

## వినాయక చవితి వేడుకలకు పోలీసుల నిబంధనలు తప్పనిసరి



రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వినాయక మండపాల కమిటీ నిర్వాహకులతో డీఎస్పీ కృష్ణమోహన్ సమావేశం నిర్వహించారు. వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా, భక్తి, ఆనందం, సామరస్యంతో నిర్వహించాలని సూచించారు.విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు కమిటీ నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. డీజేలకు పోలీసుల అనుమతి తీసుకోవాలని, అసభ్యకర కార్యక్రమాలకు తావివ్వకూడదని సూచించారు.నిమజ్జనం వివరాలను ముందుగా పోలీసులకు అందజేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ కృష్ణమోహన్ కోరారు.

## హిందీ జాతీయ భాషదానిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్ హిందీ జాతీయ భాష అని, దానిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్కుమార్ గౌడ్ అన్నారు. సెక్యులర్ దేశమైన భారత్లో అన్ని భాషలు, ప్రాంతాలు, కులాలు, మతాలకు సమాన గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణలో తెలుగుతో పాటు హిందీ, ఉర్దూ భాషలు కూడా విస్తృతంగా వాడుకలో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్, హైదరాబాద్ హిందీ జర్నలిస్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమానికి మహేష్కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల 'మార్వాడీ గో బ్యాక్' ఉద్యమం జరగడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఒక వర్గాన్ని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టాలని కోరడం సరికాదని స్పష్టం చేశారు. మార్వాడీలు కూడా తెలంగాణలో అంతర్భాగమేనని పేర్కొన్నారు. ఇటీవల హిందీ చదివే వారి సంఖ్య తగ్గిపోతుండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. హిందీ భాష ప్రచారంతో పాటు, దాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో తెలంగాణ ప్రదేశ్ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ చొరవ తీసుకోవాలని ఆకాంక్షించారు. హిందీ భాష ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు, భాషల మధ్య సోదరభావాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.

## సోమవారం గ్రీవెన్స్ రద్దు

### వినాయక చవితి నేపథ్యంలో నిర్ణయం: జిల్లా ఎస్పీ



వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సెప్టెంబరు 14న సోమవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో మదనపల్లెలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే వారపు గ్రీవెన్స్ (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం) రద్దు చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ తెలిపారు. వివిధ సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తో, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో ఇరువురు నేతలు సానుకూలంగా చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## టీచర్ రామచంద్రనాయక్ సస్పెన్షన్

అనంతపురం కళ్యాణదుర్గం పట్టణంలో నార్త్ హై స్కూల్ లో పనిచేస్తున్న తెలుగు టీచర్ రామచంద్రనాయక్ ను సస్పెన్షన్ చేస్తూ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎన్. అయూబ్ హుస్సేన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన పై లైంగిక ఆరోపణలు రావడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసు నమోదయింది. దీనిపై స్థానిక ఎంఈఓ-1 విజయ కుమారి విచారణ చేసి నివేదిక అందజేయడంతో ఆ నివేదిక ఆధారంగా సస్పెన్షన్ చేసినట్లు తెలిపారు.

## ఆర్టీసీ ఛార్జీల పేరుతో ప్రజల జేబులకు కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లు పెట్టడం సిగ్గుచేటు. హరీష్ రావు

హైదరాబాద్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ అడ్డగోలుగా ఆర్టీసీ టికెట్ల ధరల పెంపుపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం ప్రకటించారు. ప్రయాణికులు పంపిన బస్ టికెట్స్ ఎక్స్ లో షేర్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఆర్టీసీ ఛార్జీల పేరుతో ప్రజల జేబులకు కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లు పెట్టడం సిగ్గుచేటు. హైదరాబాద్?హన్మకొండ ఏసీ బస్సు ఛార్జీ ఆగస్టు 20న రూ.410 ఉంటే.. సెప్టెంబర్ 11న ఏకంగా రూ.570కు పెంచారని అన్నారు. అంటే కేవలం 20 రోజుల వ్యవధిలోనే ఒక్క ప్రయాణికుడిపై రూ.160 అదనపు భారం. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా.. రాత్రికిరాత్రే అన్ని మార్గాల్లో ఛార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసం? ఇది ప్రజా పాలన కాదు.. ప్రజలపై దోపిడీ పాలన! మాటల్లో ఉచితాలు.. చేతల్లో ఛార్జీల మోత! ప్రజలపై భారం మోపడం ఆపి, పెంచిన ఆర్టీసీ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇష్టం వచ్చినట్లు ఛార్జీలు పెంచి ప్రజల జేబులకు చిల్లు పెట్టాలని చూస్తే.. ఊరుకోదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు

## ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతమయ్యాయి: కిషన్ రెడ్డి

**రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన కిషన్ రెడ్డి**
**ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు రక్షణశాఖ సమ్మతి తెలిపిందని వెల్లడి**
**డీపీఆర్, మాస్టర్ ప్లాన్ ప్రక్రియ త్వరగా ముగించాలని నిర్ణయించామన్న కేంద్ర మంత్రి**



ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరోజు ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చించారు.

ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ (JUA) అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్లు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు.

గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (IAF) వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు. ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రాలు, హ్యాంగర్లతో పాటు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పౌర విమానాల సివిల్ టెర్మినల్, మెయింటెనెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

## చంద్రబాబు, సత్యకుమార్‌పై నడ్డా ప్రశంసల జల్లు

**"ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యం సురక్షిత చేతుల్లో ఉంది"**
**చంద్రబాబు నాయకత్వం.. సత్యకుమార్ కృషిపై పూర్తి విశ్వాసం ఉందన్న కేంద్ర మంత్రి**

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య రంగం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో సురక్షిత చేతుల్లో ఉందని కేంద్ర ఆరోగ్య, రసాయనాలు?ఎరువుల శాఖ మంత్రి శ్రీ జగత్ ప్రకాశ్ నడ్డా ప్రశంసించారు. నూతన క్రిటికల్ కేర్ బ్లాకులు, సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను నడ్డా అభినందించారు. చంద్రబాబు నాయకత్వంపై, సత్యకుమార్ కృషిపై తనకు పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. వారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో దేశంలోనే ముందంజలో నిలుస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం



చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వ్యాధుల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న తీరును కేంద్ర మంత్రి అభినందించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం, వైద్య ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. చంద్రబాబు నాయకత్వానికి కితాబుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర ఆరోగ్య రంగానికి కొత్త దిశను చూపిస్తున్నాయని నడ్డా పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో ఆరోగ్య వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని అన్నారు. సత్య కుమార్ చొరవ పై విశ్వాసం ఆరోగ్యశాఖను సమర్థంగా ముందుకు నడిపిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషిని కూడా నడ్డా ప్రత్యేకంగా అభినందించారు. సత్యకుమార్ చొరవతో ఆరోగ్య కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఆయన పనితీరుపై తనకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. వైద్య సిబ్బందికి అభినందనలురాష్ట్రంలోని వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, యువ వైద్యులు, వైద్య విద్యార్థుల అంకితభావంతో పనిచేస్తున్న తీరును నడ్డా ప్రశంసించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. చంద్రబాబు నాయకత్వం, సత్యకుమార్ కృషి, వైద్య ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగం కొత్త శిఖరాలకు చేరుకుంటోందని నడ్డా ప్రశంసించారు.

## లక్కిరెడ్డిపల్లి లో నేడు జాతీయ లోక్ అదాలత్




లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సీహెచ్ భరత్ కమల్, లీగల్ సర్వీస్ సభ్యుడు ఎంఎల్ రామచంద్రారెడ్డి పాల్గొని, రాజీ కుదిరే సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, నగదు ఆదా అవుతాయని, 'రాజీ మార్గమే రాచమార్గం' అని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## హరీష్ రావు ఆరోపణలపై స్పష్టత ఇచ్చిన ఆర్టీసీ యాజమాన్యం..

పండుగ సమయాల్లో నడిపే ప్రత్యేక బస్సుల టికెట్ ధరలను సాధారణ చార్జీల కంటే గరిష్ఠంగా 1.5 రెట్లు (యాభై శాతం అదనంగా) పెంచుకునే వెసులుబాటు కల్పించినది 2003 నాటి ఊ ఓ.ఐ. జీ. 16 (జీవో నంబర్ 16). తెలంగాణ (ఒటూఖీఱ) మరియు ఆంధ్రప్రదేశ్ (ఖఆూఖీఱ) ఆర్టీసీ యాజమాన్యాలు పండుగల సమయంలో అదనపు రద్దీని తట్టుకోవడానికి నడిపే ప్రత్యేక సర్వీసులకు ఈ జీవో ఆధారంగానే చార్జీలను సవరిస్తుంటాయి. ఈ జీవోకు సంబంధించిన ముఖ్య వివరాలు :జీవో నంబర్: ఊ ఓ.ఐ. జీ. 16, రవాణా శాఖ (రోడ్లు ఓ భవనాలు). జారీ చేసిన సంవత్సరం: 2003. నిబంధన: పండుగ రద్దీ కోసం నడిపే 'ప్రత్యేక బస్సులు' (ూజూవఙఱఆఱజీ ఃబీఱవఱ) ఒకవైపు ప్రయాణికులతో వెళ్లినప్పటికీ, తిరుగు ప్రయాణంలో (ఛీవఱఖీఱ ఏఱఖీఱవఱ) ఖాళీగా రావాల్సి వస్తుంది. ఆ సమయంలో అయ్యే కనీస డీజిల్ మరియు నిర్వహణ ఖర్చులను భర్తీ చేసుకోవడానికి సాధారణ ధర కంటే గరిష్ఠంగా 50% వరకు అదనపు చార్జీలు వసూలు చేసుకోవడానికి ఈ ఉత్తర్వు ద్వారా ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి.

### 'ఓపెన్ డ్రింకింగ్' (బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం) పై ప్రత్యేక తనిఖీలు

గుంటూరు నిన్న రాత్రి 6 గంటల నుండి 10 గంటల వరకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీస్ గారి ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదులు నిర్వహించి 37ఎఫ్ ఐ ఆర్, కేసు లు , 40 పెట్టి కేసులు,10 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, నమోదు చేసినారు. గుంటూరు జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ మరియు బహిరంగ ప్రదేశాల్లో మందుబాబుల వేధింపుల నుంచి మహిళలు, సాధారణ పౌరులకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో 'ఓపెన్ డ్రింకింగ్' (ూజూవఙ ఆఱఖీఱఏఱఖీ) పై ప్రత్యేక తనిఖీలు (ూజూవఙఱఆఱజీ ఆఱఖీఱవ) నిర్వహించడం జరిగింది.

జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ముఖ్యమైన కూడళ్లు, వైన్ షాపుల సమీప ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు, పార్కులు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు మరియు నిర్మానుష్య రహదారులలో తనిఖీలు చేపట్టారు. ముఖ్య విశేషాలు ఓ చర్యలు: × కేసుల నమోదు: జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకుని, సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. కౌన్సెలింగ్: బహిరంగంగా మద్యం సేవించడం నేరమని, దీనివల్ల సమాజంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందని అదుపులోకి తీసుకున్న వ్యక్తులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు.

## అన్నపూర్ణ అనాథ శరణాలయ పిల్లలకు క్రీడా కిట్లు,దుస్తుల పంపిణీ

బేతంచెర్ల : బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణ అనాథ శరణాలయంలోని పిల్లలకు రూ.10 వేల విలువైన స్పోర్ట్స్ కిట్లు,రూ.10 వేల విలువైన దుస్తులను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు గాజుల రమేష్,కిషాన్ మోర్చా ఉన్నం మనోహర్,బ్యాంకు ఉద్యోగికోటేశ్వరరావు,సహకారంతో స్పోర్ట్స్ కిట్లు,టైలర్ రాముడు సహకారంతో దుస్తులుఅందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి,జీవన్ చౌదరి,లైఫ్ శీను,అజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాలిబాటలకు చోటేది? పాదచారుల ప్రాణాలకు భరోసేది ?

**(హెచ్. ప్రతాప్)**

హైదరాబాద్ రహదారులు అభివృద్ధికి ప్రతీకలుగా కనిపిస్తున్నా.. వాటిపై నడిచే పాదచారుల పరిస్థితి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉంది. వాహనాల రాకపోకలకు రహదారులు విస్తరిస్తున్నాయి. వంతెనలు, రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. కానీ పాదచారులు సురక్షితంగా నడిచేందుకు అవసరమైన కాలిబాటలు మాత్రం నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఫలితంగా రహదారిపై అడుగుపెట్టిన ప్రతి పాదచారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

మీడియా కథనాల ప్రకారం హైదరాబాద్‌లో ప్రతి ఏడాది సుమారు 200 మంది పాదచారులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సంఖ్య కేవలం గణాంకం కాదు.. ప్రతి సంఖ్య వెనుక ఒక కుటుంబం, ఒక జీవితం, ఎన్నో ఆశలు ఉంటాయి. ఇంతటి విషాదం జరుగుతున్నా పాదచారుల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాలపై తగినంత దృష్టి లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో కాలిబాటలు ఆక్రమణలకు గురయ్యాయి. మరికొన్ని చోట్ల నిర్మాణ సామగ్రి, చెత్త, విద్యుత్ స్తంభాలు, చెట్ల వేర్లు, దుకాణాల విస్తరణలతో నడిచే దారి లేకుండా పోయింది. కొన్నిచోట్ల ఉన్న కాలిబాటలు కూడా గుంతలు, విరిగిన పలకలు, అసమతల ఉపరితలంతో ప్రమాదకరంగా మారాయి.

ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు ఈ సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కాలిబాటపై నడవాల్సిన వారు తప్పనిసరిగా ప్రధాన రహదారిపైకి రావాల్సి వస్తోంది. వేగంగా దూసుకెళ్లే వాహనాల మధ్య నడవడం వారి ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ఈ సమస్యకు తాత్కాలిక చర్యలు కాకుండా సమగ్ర పాదచారి భద్రతా విధానం అవసరం. హైదరాబాద్‌లోని ప్రధాన రహదారులన్నింటినీ పరిశీలించి కాలిబాటల పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించాలి. ఆక్రమణలను క్రమం తప్పకుండా తొలగించాలి. దెబ్బతిన్న కాలిబాటలను వెంటనే పునరుద్ధరించాలి. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా ఉపయోగించుకునేలా ర్యాంపులు, సురక్షితమైన దాటువంతెనలు, రహదారి దాటే ప్రాంతాల్లో తగిన ఏర్పాట్లు చేయాలి.

హైదరాబాద్ అభివృద్ధికి కొలమానం ఎన్ని వాహనాలు వేగంగా వెళ్లాయన్నది కాదు.. ఎంతమంది పాదచారులు సురక్షితంగా తమ గమ్యానికి చేరుకున్నారన్నదే. ఏటా 200 కుటుంబాలు కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి రాకుండా చేయడం అభివృద్ధి యొక్క అసలైన అర్థం. కాలిబాట సౌకర్యం కాదు---అది పాదచారుడి హక్కు, ప్రభుత్వ బాధ్యత, ఒక ప్రాణాన్ని కాపాడే కనీస భరోసా!

## వినాయక చవితి పేరుతో ప్రజా మైదానంలో ఎగ్జిబిషన్ దందా ఆపాలి – కామరాజ్ హరీష్

### ఎగ్జిబిషన్‌కు ఇచ్చిన అనుమతిని తక్షణమే రద్దు చేయాలి: కామరాజ్ హరీష్

విజయవాడ వినాయక చవితి వేడుకలకు తాము వ్యతిరేకం కాదని,అయితే వేడుకల పేరుతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని సితార సెంటర్ లేబర్ కాలనీ గ్రౌండ్‌ను ప్రైవేటు ఎగ్జిబిషన్‌కు వినియోగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, పిల్లలు, యువతకు ఉపయోగపడాల్సిన మైదానాన్ని దీర్ఘకాలం ప్రైవేటు కార్యక్రమాలకు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇదే అంశంపై గతంలో ఖఉఖీలో ఫిర్యాదు చేయగా, ఎగ్జిబిషన్‌కు అనుమతి లేదని అధికారులు సమాధానం ఇచ్చారని, ఇప్పుడు అదే ప్రాంగణంలో ఎగ్జిబిషన్‌కు 11 రోజుల అనుమతి ఇచ్చినట్లు చెబుతుండటంపై ఎస్టేట్ అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కౌన్సిల్ తీర్మానాలు, ప్రజా ప్రయోజనాలు పక్కన పెట్టి ఎగ్జిబిషన్‌కు అనుమతులు ఎలా ఇచ్చారో అధికారులు వెల్లడించాలని అన్నారు. రోజుకు రూ.19,000 చొప్పున కార్పొరేషన్‌కు చెల్లిస్తున్నారని చెబుతున్న నేపథ్యంలో, స్టాల్స్ నుంచి ఎంత వసూలు చేస్తున్నారు, ఎన్ని స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు, నిర్వాహకులు ఎంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారు, కార్పొరేషన్‌కు ఎంత చెల్లిస్తున్నారు అనే పూర్తి వివరాలను బహిరంగపరచాలని కోరారు. పోలీస్, అగ్నిమాపక, ఆర్ �డ బి, ప్రజారోగ్య, టౌన్ ప్లానింగ్ తదితర శాఖల అవసరమైన అనుమతులు, భద్రతా ధ్రువపత్రాలు పూర్తిగా పరిశీలించకుండా ఎగ్జిబిషన్‌కు అనుమతి ఇచ్చి ఉంటే అది ప్రజల భద్రతతో చెలగాటమేనని హెచ్చరించారు.ప్రజా మైదానం ప్రైవేటు వ్యాపారాల కోసం కాదు.. ప్రజల కోసం ఉండాలని కామరాజ్ హరీష్ కుమార్ స్పష్టం చేశారు. గతంలో ఇదే గ్రౌండ్‌లో అగ్ని ప్రమాదం జరిగిన నేపథ్యంలో భద్రతా ప్రమాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉండగా, ఎగ్జిబిషన్ నిర్వహణకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఆదాయం పేరుతో ప్రజలకు ఉపయోగపడే మైదానాలను ప్రైవేటు కార్యక్రమాలకు అప్పగించే విధానాన్ని వెంటనే నిలిపివేయాలని, లేబర్ కాలనీ గ్రౌండ్‌లో ఎగ్జిబిషన్‌కు ఇచ్చిన అనుమతిని తక్షణమే రద్దు చేసి, మైదానాన్ని ప్రజలకు తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే ప్రజా ప్రయోజనాల కోసం యువతతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమం చేపడతామని, అవసరమైతే న్యాయపరమైన మార్గాలను ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు.

## నీటి ఎక్స్‌పైరీ డేట్ ఎంతో తెలుసా?

**డాక్టర్. ఎండి డి.సి.తిరుపతిరావు సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్**



కరీంనగర్ స్టాఫర్. ఎండి డి.సి.తిరుపతిరావు సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్ మాట్లాడుతూ ఒక రోజు పాత నీటిని కొందరు పారబోస్తారు.ఒక వారం పాత నీటిని మరికొందరు తాగుతారు.కానీ వేల సంవత్సరాల క్రితం భూమిలో నిల్వైన నీటిని మాత్రం మనం అత్యంత స్వచ్ఛమైనదిగా భావిస్తాం!అయితే అసలు నీటి ఎక్స్‌పైరీ డేట్ ఎంత?ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకుంటే:నీటి గురించి మీ ఆలోచనే మారిపోవచ్చుచాలాసార్లు మనం మన సౌకర్యాన్ని బట్టి, మన ఆలోచనా విధానాన్ని బట్టి నీటికి ఒక “ఎక్స్‌పైరీ డేట్” నిర్ణయించేస్తుంటాం. కానీ నిజానికి దీనికి ఎలాంటి శాస్త్రీయ ఆధారమూ లేదు. ఒకసారి మన చుట్టూ జరుగుతున్న ఈ విచిత్రమైన పరిస్థితులను గమనించండి. నగరాల్లో:ఎక్కడైతే ప్రతిరోజూ మున్సిపల్ పంపుల్లో నీళ్లు వస్తాయో, అక్కడ నిన్నటి నీటిని “పాసిపోయాయి” అనుకుంటూ పారబోసేస్తారు.వీరి లెక్కలో ఎక్స్‌పైరీ డేట్: కేవలం 1 రోజు. నీళ్లు వారానికి ఒకసారే వచ్చే ప్రాంతాల్లోఅదే నీరు రెండు నుండి ఎనిమిది రోజుల పాటు అచ్చం ఫ్రెష్‌గా, తాగడానికి వీలుగానే ఉంటుంది. ఎవరూ పారబోయరు.వీరి లెక్కలో ఎక్స్‌పైరీ డేట్ 2 నుండి 8 రోజులు. పెళ్లిళ్లు, శుభకార్యాల్లో:టేబుల్ మీద కొత్త బిస్లరీ బాటిల్ ఓపెన్ చేయగానే, పక్కనే ఉన్న పాత బాటిల్‌ను పనికిరానిదిగా చూస్తూ అక్కడే వదిలేస్తారు లేదా పారేస్తారు.వీరి లెక్కలో ఎక్స్‌పైరీ డేట్ కొన్ని నిమిషాలు లేదా గంటలు మాత్రమే!కానీ అసలు నిజం ఇంకోలా ఉంది..ఎడారిలోప్రయాణం చేసేటప్పుడు, తదుపరి నీటి వనరు దొరికే వరకు ప్రతి ఒక్క నీటి చుక్కా ఎంతో విలువైనదిగా, ఫ్రెష్‌గానే ఉంటుందిఎక్స్‌పైరీ డేట్ ఇంకో నీటి వనరు దొరికేంత వరకు. ప్రకృతిలో:డ్యామ్‌లలో, చెరువుల్లో నిల్వ ఉండే నీరు తదుపరి వర్షాకాలం వచ్చే వరకు, కొన్నిసార్లు కరవు కాలంలో 2–3 ఏళ్ల వరకు కూడా వాడుకలోనే ఉంటుంది.ఎక్స్‌పైరీ డేట్ కొన్ని సంవత్సరాలు. బోరు బావుల్లో:మనం భూమి లోపల 50 నుండి 500 అడుగుల లోతు నుండి తోడే నీరు వందల, వేల సంవత్సరాల నాటిది కావచ్చు. అయినా సరే, అదే నీటిని మనం అత్యంత సురక్షితమైనదిగా, ఆరోగ్యకరమైనదిగా భావిస్తాం.ఎక్స్‌పైరీ డేట్ వందల, వేల సంవత్సరాలు.. బహుశా ఎప్పటికీ అవ్వదుఆలోచించాల్సిన విషయం: నిజానికి నీటికి ఎటువంటి ఎక్స్‌పైరీ డేట్ ఉండదు. దాని కాలపరిమితిని నిర్ణయించేది కేవలం మన ఆలోచన, అది మనకు దొరికే లభ్యత, మరియు దాని పరిశుభ్రత మాత్రమే. నీరు సులభంగా దొరికినప్పుడు దాన్ని 'పాసిపోయింది' అంటాం అదే కరవు వచ్చినప్పుడు ఆ నీరే అమృతంతో సమానమైపోతుంది.అందుకే, నీటిని ఎంతో బాధ్యతగా, పొదుపుగా వాడుకుందాం. లేకపోతే, ప్రకృతిలో నీరు అయిపోవడానికి ముందే, మన అజాగ్రత్త మనల్ని దాహంతో అలమటించేలా చేస్తుంది. మన భవిష్యత్తును కాపాడుకోవడానికి ఒక పిలుపు అన్నారు.

# రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం.!



రాయచోటి, అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని పలు ప్రాంతాలలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. ప్రజల నుండి అనేక సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు.మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి సహకారంతో రాయచోటి రూపురేఖలే మారుస్తామని స్పష్టం చేశారు. రాయచోటి టౌన్‌లోని కె.రామాపురం ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా. మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో నెలకొన్న రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వివరించిన సమస్యలను సావధానంగా విన్న డా. మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని, రాయచోటి అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల కోసం ?5కే భోజనం అందించే అన్న క్యాంటీన్‌లో మంత్రి మేనల్లుడు, టీడీపీ యువ నాయకులు మౌర్య రెడ్డి× ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలపై భారం పడకుండా ?5 ఖర్చును కూడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భరిస్తూ ఉచితంగా భోజనం అందిస్తున్న అన్న క్యాంటీన్‌లో ఆహారం నాణ్యత, రుచి, పరిశుభ్రత, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.భోజనం చేస్తున్న పేద ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు నాణ్యమైన భోజనం అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని మౌర్య రెడ్డి తెలిపారు.కలకడ మండలం దేవళంపేటకు చెందిన ఎద్దుల వీరప్ప స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న డాక్టర్ మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వీరప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఇటీవల బలరాం కుమార్తె వివాహం జరిగింది. ఆ సమయంలో అందుబాటులో లేకపోవడంతో వివాహ వేడుకకు హాజరు కాలేకపోయిన డా. మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బలరాం ఇంటికి వెళ్లి నూతన వధూవరులను కలిశారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరించి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.రాయచోటి పట్టణంలోని లయ ఫంక్షన్ హాల్‌లో మార్కెట్ బాబులు కుమార్తె ఎంగేజ్‌మెంట్ వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు, మౌర్య రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన జంటకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

## డి. కొట్టాలలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



రుద్రవరం డి.కొట్టాల గ్రామంలోని శ్రీ రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు (ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ) ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఈ సందర్భంగా ఇస్కాన్ ధర్మ ప్రచారకులు శ్రీశ్రీ నిత్యతృప్తదాస్ స్వామీజీ చేసిన రామాయణ, మహాభారత, భగవద్గీత ప్రవచనాలు, స్థానిక మండలి భజనలు భక్తులను ఎంతగానో అలరించగా, అర్చకులు సత్యనారాయణశర్మ నేతృత్వంలో భక్తులు గోవును సర్వాంగ సుందరంగా అలంకరించి సామూహిక కుంకుమార్చనలు, గోపూజను ఘనంగా నిర్వహించారు. సమాజంలో భక్తిచింతన పెరిగినప్పుడే అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ముగింపు వేడుకల్లో పెద్దపల్లి బ్రహ్మానందరెడ్డి, నరసింహారెడ్డి, చిన్న సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, రాముడు, కృష్ణ, నాగరాజు, మల్లికార్జున్, దస్తగిరిరెడ్డి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక కృషికి ఫలితం

### వెల్టూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు.

వనపర్తి. రూ.11.75 కోట్ల నిధులు మంజూరు.జీవో నెం.164 జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కిసహకరించిన జిల్లా మంత్రులు.జూపల్లి కృష్ణారావు కివాకిటి శ్రీహరి కిఓఖ దా మల్లురవి కి ఎమ్మెల్యే మేఘారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.పెద్దమందడి మండలం వెల్టూరులో ముఖ్యమంత్రి మానసపుత్రిక తెలంగాణ పబ్లిక్ స్కూల్ (ఒఖూ) ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.ఈ మేరకు జీవో నెం.164 ప్రకారం రూ.11.75 కోట్ల నిధులు మంజూరు చేసింది.ఈ టీజీపీఎస్ ఏర్పాటు కోసం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో కృషి చేశారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యా అవకాశాలు అందించేందుకు ఈ టీజీపీఎస్ ఏర్పాటు కీలక ముందడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# గణేష్ చతుర్థి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

### పోలీసుల సూచనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలి

### మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి..

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

సి. బెళగల్, గణేష్ చతుర్థి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని సి. బెళగల్ సి.ఐ. సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమాలు, ఊరేగింపులు, నిమజ్జనం సందర్భంగా భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు సి. బెళగల్ పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సి.ఐ. తబ్రేజ్, సి. బెళగల్ ఎస్.ఐ. వేణుగోపాల్ రాజులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కోరారు.

అనుమతులు తీసుకున్న తర్వాతే మండపాల ఏర్పాటు

గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందు సంబంధిత అధికారుల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలని పోలీసులు సూచించారు. మండపాలను ఏర్పాటు చేసే




సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రహదారులను పూర్తిగా ఆక్రమించేలా మండపాలు ఏర్పాటు చేయకుండా, అత్యవసర వాహనాలు సైతం సులభంగా వెళ్లే విధంగా మార్గం అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.

విద్యుత్, అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత

గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. విద్యుత్ వైర్లు, కనెక్షన్లు నిర్లక్ష్యంగా ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. షార్ట్‌సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు.

డీజేలు, అధిక శబ్దంపై నిబంధనలు తప్పనిసరి

ఉత్సవాల సందర్భంగా శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని పోలీసులు స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా డీజేలు, అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లు వినియోగించరాదని హెచ్చరించారు. ఉత్సవాల పేరుతో గొడవలు, ఘర్షణలు, అసభ్య ప్రవర్తన లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ధర్నా



వనపర్తి. అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం నాచహల్లి క్రిష్ణగిరి, పెద్దగూడెం తండా, సవాయిగూడెం గ్రామాలకు చెందిన రైతులు శనివారం సబ్‌స్టేషన్ సమీపంలో ఆందోళనకు దిగారు. వనపర్తి?పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే డీఈతో మాట్లాడించాలని రైతులు పట్టుబట్టారు. దీంతో ఏఈ ఫోన్ ద్వారా డీఈతో రైతులకు మాట్లాడించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు 13 గంటల పాటు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము కూడా టీవీల్లో ప్రభుత్వ ప్రకటనలను చూస్తున్నామని, ప్రజలకు ఏమీ తెలియదన్నట్లుగా అధికారులు ఇష్టానుసారంగా అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఏఈతో కలిసి లాగ్‌బుక్‌ను పరిశీలించగా.. వాస్తవంగా సరఫరా చేసిన సమయం కంటే ఎక్కువ సమయం విద్యుత్ ఇచ్చినట్లుగా నమోదు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో 24 గంటల విద్యుత్ సరఫరా చేశారని, ఇప్పుడు పరిస్థితి దారుణంగా మారిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "కేసీఆర్ ప్రభుత్వం పోయినప్పుడే కరెంటు కూడా పోయిందా?" అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసినందుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోకుండా అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించి రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, రైతులతో పాటుమండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, సింగల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దేగ మహేష్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టికె నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య,మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్,శివ,ఆనంద్, తులసి రామకృష్ణ, శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వలసల నివారణ కొరకే సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు

## మండల వ్యాప్తంగా 16 సీజనల్ హాస్టల్స్ ప్రారంభం.



తుగ్గలి: తుగ్గలి మండల వ్యాప్తంగా వలసలను అరికట్టేందుకే పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా 16 సీజనల్ హాస్టల్స్ ను శుక్రవారం రోజున ప్రారంభించినట్లు టిడిపి నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వలస వెళ్లే కుటుంబాల వారు వారి పిల్లలను సీజనల్ హాస్టల్లో వదిలి వెళ్లాలని, మాజీ ఎంపీపీ కొమ్మ వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ వెంకటస్వామి, పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బర్మా వీరేష్,మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు తల్లితండ్రులకు పిలుపునిచ్చారు. గౌరవ పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు విద్యాభివృద్ధి కొరకు మండలానికి 16 సీసనల్ హాస్టల్స్ ను మంజూరు చేయించారని,వీటిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని పిల్లల విద్యకు ఆటంకాలు కలగాకుండా చూసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎర్రగుడి,జొన్నగిరి,పగిడిరాయి, చెన్నంపల్లి, రాంపల్లి,పెండేకల్ గ్రామాలలో సీజనల్ హాస్టల్స్ ను ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని అందులో భాగంగా వలస వెళ్లే కుటుంబాలు వారి పిల్లలను హాస్టల్స్ నందు చేర్చినట్లు అయితేవారు తిరిగి వచ్చేంత వరకు జాగ్రత్తగా భోజన వసతి కల్పిస్తూ విద్యను అందించి,వారి తల్లితండ్రులకు అప్పగిస్తారని తెలిపారు. అదేవిధంగా సీజనల్ హాస్టల్ నిర్వాహకులు జాగ్రత్తగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లావణ్య,సిద్దార్థ,సునీత,ప్రభాకర్,హరి నారాయణ,సీఆర్పీలు నాగేష్, ముక్తార్,టీడీపీ నాయకులు అక్బర్,నాగరాజు,శ్రీనివాసులు, డీలర్ సుంకన్న,విద్యా కమిటీ చైర్మన్ చెన్నకేశవులు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొలనుభారతి ఆలయ అభివృద్ధిపై సమీక్షా సమావేశం

### సమావేశంలో పాల్గొన్న శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,

శ్రీశైలం శ్రీశైల దేవస్థాన దత్తత దేవాలయమైన కొలను భారతి ఆలయ అభివృద్ధిపై కొలనుభారతీక్షేత్రంలో సమీక్షా సమావేశం నిర్వహించబడింది.

నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య ఆధ్వర్యంలో ఈ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమీక్షా సమావేశంలో శాసనసభ్యులు ఆలయ అభివృద్ధికి వనరులు, ఆలయానికి రాబడి, అభివృద్ధికి దాతల సహకారం, భక్తులకు మౌలిక సదుపాయాల కల్పన, రవాణా సౌకర్యాలపై మాట్లాడారు.

ఇంకా వారు మాట్లాడుతూ నల్లమల అడవుల్లో పవిత్ర క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైలదేవస్థానం కొలనుభారతీ ఆలయాన్ని దత్తత తీసుకోవడంతోనే ఆలయానికి మహర్దశ పట్టిందని అన్నారు. ఈ క్షేత్రంలో కైంకర్యాలను సక్రమంగా సజావుగా జరిగేలా అందరూ చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.


అటవీశాఖ అధికారులతో కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని దేవస్థానం అధికారులకు సూచించారు. అటవీ మార్గంలో ఉన్నందున ఉదయం, సాయంత్రం వేళల్లో రాకపోకలు, విద్యుద్దీకరణకు సహకరించాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. సరస్వతీ అమ్మవారి ఆలయంలో వేదపండితులతో కైంకర్యాలను జరిపించడం తన చిరకాల వాంఛ అన్నారు. నిత్యం దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్యను నమోదు చేస్తామని, ఈ ఆలయం అందరిది అని, ఆలయ అభివృద్ధికి అందరు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో దశలవారీగా ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తామన్నారు. ఇకమీదట తరుచుగా ఆలయ అభివృద్ధిపై సమీక్షా సమావేశాలను నిర్వహిస్తామన్నారు. ఆలయం వద్ద వేదపండితులకు, అర్చకస్వాములకు




శాశ్వతంగా రెండు గదులు నిర్మించడానికి తగు చర్యలు చేపట్టుతామన్నారు. కాగా శ్రీశైలదేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయంలో సమయపాలన చాలా ముఖ్యమని అన్నారు. ప్రతీరోజు ఉదయం 6 గంటలకు ఆలయశుద్ధి కార్యక్రమాలు ప్రారంభించి ఆయా సమాయాలలో పరిపూర్ణంగా ఆలయసేవలను జరపాలని సిబ్బందిని ఆదేశించారు. ఆలయంలో ఉచిత దర్శనాన్ని కల్పిస్తున్నామన్నారు. ఆర్జితసేవలకు మాత్రం నామమాత్రపు రుసుమును వసూలు చేస్తున్నట్లుగా చెప్పారు. భక్తులకు రక్షితత్రాగునీరు కోసం ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామనీ, అక్షరాభ్యాసం చేయు మండపాన్ని కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు. విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి విద్యుద్దీకరణ మెరుగుపరుస్తామన్నారు. సిబ్బందికి గుర్తింపు కార్డులను అందజేస్తామన్నారు. సిబ్బంది విధుల నిర్వహణ సమయంలో సంప్రదాయవస్త్రాలతో ఉండాలన్నారు. ప్రతీరోజు ఉద్యోగుల హాజరును పర్యవేక్షణ చేస్తామని, వారంలో రెండు రోజులు దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి వారి పర్యవేక్షణ ఉంటుందన్నారు. క్షేత్రానికి విచ్చేసే ప్రముఖుల అభిప్రాయాలను రిజిస్టరు నందు నమోదు చేయించి, వారి సలహాలు సూచనలు తీసుకుంటామన్నారు. భక్తులు సమర్పించే కానుకలను క్రమం తప్పకుండా ఆలయ ఖాతాలో జమ చేయడం జరుగుతోందన్నారు. అసంపూర్ణంగా మిలిగిన ఆలయ మండప పనులను సిజిఎఫ్ నిధులతో పూర్తి చేస్తామని తెలిపారు. శివపురం గ్రామం సమీపంలో ముఖద్వారం నిర్మించడానికి చర్యలు చేపట్టుతామన్నారు. అమ్మవారి ఆలయంలో శాశ్వత క్యూలైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అనుబంధ ఆలయాలలో కూడా శాశ్వత క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శాశ్వత శౌచాలయాలు, ఓవర్‌హెడ్ ట్యాంకు, మంచినీటిసరఫరా కోసం బోర్‌బావి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రమంతటా అమ్మవారి దివ్యనామం వినిపించే విధంగా సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామన్నారు.

# కర్కాటక రాశి రూపంలో గణపయ్య

### చిత్రకారులు చిత్రీకరించిన కర్కాటక రాశి గణపతి చిత్రం




శ్రీకాళహస్తి సెప్టెంబర్ 12 ఏ రూపాన పూజించిన అనుగ్రహించే గణపయ్యను చవితి సంబరమంటే ప్రజలు తమకు అనుకూలమైన రూపాల్లో సిద్ధం చేస్తుంటారు. ఏడాది పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన విశ్రాంత హెచ్‌ఎం సృజనాత్మక చిత్రకారుడైన పోల స్వామి స్వర్ణ మూర్తి కర్కాటక రాశి గణపతి చిత్రానికి జీవం పోశారు. చెవిటి సంబరాల సందర్భంగా గురు గ్రహం ఏ రాశిలోకి ప్రవేశిస్తుందో అందుకు తగ్గట్టు ఆ రాశి చిత్రంలో గణపతిని చిత్రీకరిస్తూ వస్తున్నారు. ఇప్పటివరకు సింహ, తుల, కన్య, మీన, వృశ్చిక, ధనస్సు, కుంభ, మకర, మేష, వృషభ, మిధున, రాశులకు సంబంధించి గణపతి మూర్తులను చిత్రీకరించారు. ప్రస్తుతం కర్కాటక రాశి గణపతికి జీవం పోశారు. వినాయక చవితి సందర్భంగా పోల స్వామి వీధిలో ఈ రూపంతో గణపతిని ప్రతిమ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు పంపిణీ



**జహీరాబాద్, సెప్టెంబర్ 12 ప్రజాబలం ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మాజీ డీసీసీబీ చైర్మన్ ఎం. జైపాల్‌రెడ్డి అన్నారు. పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేసినవారమవుతామని పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం జహీరాబాద్‌లోని సాయిరామ్‌నగర్ కాలనీ సాయిబాబా మందిరం వద్ద ఆయన ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తులకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున వాటికి ప్రత్యామ్నాయంగా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని నిర్వాహకులు సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు మట్టి గణపతి విగ్రహాలనే వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవాబ్ జగన్, పండురంగారెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ శివాజీ పాటిల్, కౌన్సిలర్ బొగ్గుల సంతోష్, అరుణ కవలస్, అర్చన శారద, విజయేంద్రరెడ్డి, శంకర్‌రెడ్డి, పూల సంతోష్, బంటు విశ్వనాథ్, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సమస్యలపై సీఎంకు ఆర్ కృష్ణయ్య , రాములు యాదవ్ వినతి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 12(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** హైదరాబాద్ బీసీల విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు బీసీలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య గారు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ గారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని గారిని కోరారు. శనివారం అసెంబ్లీ ఆవరణలోని కౌన్సిల్‌లో ముఖ్యమంత్రిని కలిసి బీసీల సమస్యలపై వారు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బీసీ విద్యార్థుల చదువులకు ఇబ్బందులు తలెత్తకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో విడుదల చేయాలని సీఎంను కోరారు. అదేవిధంగా బీసీల విద్య, ఉపాధి, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.బీసీ వర్గాల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.

# ఏచూరి ఆశయాల సాధనకు కృషి చేయాలి



**జహీరాబాద్, సెప్టెంబర్ 12 ప్రజాబలం ప్రతినిధి:** ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం సీతారాం ఏచూరి చూపిన మార్గంలో ముందుకు సాగాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి. రాంచందర్ పిలుపునిచ్చారు. జహీరాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సీతారాం ఏచూరి వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ఏచూరి గొప్ప సిద్ధాంతవేత్తగా, పార్లమెంటేరియన్‌గా ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేషంగా కృషి చేశారని రాంచందర్ పేర్కొన్నారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామ్య శక్తుల ఐక్యత కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రజా సమస్యలను బలంగా వినిపించారని గుర్తుచేశారు. కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కుల కోసం ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చంద్రన్న, దశరథ్, సాలిమొద్దీన్, పాస్తాం తుల్జారం, సుకుమార్, సంజీవ్, నర్సిములు, మూతబీర్, మహేష్, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**జహీరాబాద్, సెప్టెంబర్ 12 ప్రజాబలం ప్రతినిధి:** యువ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యంగ్ వర్కర్స్ జహీరాబాద్ క్లస్టర్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు సాయి గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఏఎల్ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయి గౌడ్ మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ట్రైనీ, అప్రెంటిస్, న్యాప్స్, న్యాట్స్ కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పని ప్రదేశాల్లో రక్షణ, చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రతాప్‌రెడ్డి, పులేందర్, కార్తీక్, సురేష్, విష్ణు, భార్గవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నపూర్ణ అనాథ శరణాలయ పిల్లలకు క్రీడా కిట్లు,దుస్తుల పంపిణీ

బేతంచెర్ల : బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణ అనాథ శరణాలయంలోని పిల్లలకు రూ.10 వేల విలువైన స్పోర్ట్స్ కిట్లు,రూ.10 వేల విలువైన దుస్తులను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు గాజుల రమేష్,కిషాన్ మోర్చా ఉన్నాం మనోహర్,బ్యాంకు ఉద్యోగికోటేశ్వరరావు,సహకారంతో స్పోర్ట్స్ కిట్లు,టైలర్ రాముడు సహకారంతో దుస్తులుఅందజేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి,జీవన్ చౌదరి,లైఫ్ శీను,అజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఆకారం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

## విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు





**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 12:** గణనాథుని ఆకారంలోని ప్రతి అంశం విద్యార్థులకు జీవిత పాఠాలను, స్ఫూర్తిదాయకమైన సందేశాలను అందిస్తుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాయేశ్వరరావు అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని శనివారం సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను ఒకచోట ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పసుపులేటి నాయేశ్వరరావు మాట్లాడుతూ.. గణపతి పెద్ద తల విశాలంగా ఆలోచించాలనే, చిన్న కళ్ళు ఏకాగ్రతతో లక్ష్యంపై దృష్టి పెట్టాలనే, పెద్ద చెవులు మంచి విషయాలను శ్రద్ధగా వినాలనే సందేశాన్ని అందిస్తాయని వివరించారు. అలాగే పెద్ద పొట్ట విజయాలను, అపజయాలను సమానంగా స్వీకరించే గుణాన్ని సూచిస్తుందని తెలిపారు.ప్రత్యేక పూజల అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకలను సందడిగా మార్చారు. పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మికతతో పాటు చిన్నారుల ఉత్సాహం వెల్లివిరిసింది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నరుకుల్ల సత్యనారాయణ, అవినాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్.



**గండిపేట మండలం ప్రజా బలం ప్రతినిధి 12 సెప్టెంబర్ 2026.** పట్టణ సమస్యలకు పరిష్కార మార్గంగా, సమ సమాజ నిర్మాణానికి ఒక సాధనంగా, స్వీయ నిర్వహణ మరియు ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి వేదికగా నేడు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లుపౌర సమాజం యొక్క సమిష్టి అభిప్రాయానికి అత్యుత్తమ ప్రతి రూపాలుగా ముందుకు సాగుతున్నవి. అందులో భాగంగానే ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని ఆచరణలో పెట్టేందుకు కొన్ని సంవత్సరాలుగా కొనసాగిన ప్రయత్నాల అనంతరం డా. రావు వి.బి.జె. చెలికాని ఎటువంటి ఆర్థిక లావాదేవీలకు ఆస్కారం లేకుండా 2007 లో యునైటెడ్-ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ను ఏర్పాటు చేయడం జరిగింది

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ త్రివిభజన ఏర్పాటు అనంతరం ఏర్పడిన లోటుపాట్లను అందరితో చర్చించి ప్రత్యేకంగా కోర్ అర్బన్ 2026 ప్రతిపాదనను దృష్టిలో పెట్టుకుని కార్యవర్గాన్ని పునరుద్ధరించి, పునర్వ్యవస్థీకరణలో అల్వాల్‌లో జరిగిన సభలో ఏకాభిప్రాయంతో క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

డా. రావు వి.బి.జె. చెలికాని గౌరవాధ్యక్షులుగా, సీతారాం ధూళిపాల రాష్ట్ర అధ్యక్షులుగా, డా. సాయి రవి శంకర్ ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చాప్టర్ అధ్యక్షులుగా అడ్వకేట్ బాబ్జీ యానా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చాప్టర్ అధ్యక్షులుగా ఈ. రమణ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ చాప్టర్ అధ్యక్షులుగా సాగరం శ్రీధర్లతో పాటు ఉపాధ్యక్షులుగా ప్రొ. టి. ప్రభాకర్ రెడ్డి, ప్రొ. పి. మోహన్ రావు, వి.వి. రావు, సి.ఎస్.ఎన్. శర్మ లు ఎన్నుకో బడగా ఆర్.ఎస్.వి. బద్రీనాథ్ ప్రధాన కార్యదర్శిగా,పతూరి శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అశ్విన్ కుమార్.పి గ్రేటర్ హైదరాబాద్ చాప్టర్ సహాధ్యక్షులుగా, ఎస్.ఎల్. మహేష్ బాబు ఆర్గనైజింగ్ సెక్రటరీగా, సయ్యద్ ఖలీద్ షా రాష్ట్ర కార్యదర్శి, గ్రేటర్ హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి, అశ్విన్ కుమార్ నల్లారి రాష్ట్ర కార్యదర్శిగా, రాజేష్ కోటా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కార్యనిర్వాహక కమిటీగా అనురాగ్ కందాల, కన్నెగంటి అనురాధ బయట దేశాలతో సంబంధాలు, ఎల్. శ్రీలత, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ శాఖకు అజయ్ కుమార్ మర్యాల, జయవేలన్ ఉమాకాంత్, జయవేలన్ ఉమాకాంత్, బలరాం, ఎ. శారద, పి.వి. నవీన్, పెనుమర్తి చిన్మయి, కేంద్ర కార్యనిర్వాహక సభ్యులుగా జి.ఆర్.ఎస్. ప్రసాద్ రావు, శివలాల్, శర్మ, మామిడి సంపత్ రెడ్డి, వి. మహేందర్ రెడ్డి తదితరులు కలరు.

# మర్పల్లి వెంకటేశ్వర కిరణం స్టోర్,దేవుని ప్రేమను బట్టి 50 మట్టి వినాయకుల పంపిణీ



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి వెంకటేశ్వర కిరాణం జనరల్ స్టోర్ పురం వెంకటేష్ దేవుని ప్రేమను బట్టి వినాయక పండగ సందర్భంగా 50 మట్టి వినాయకులను వివిధ గ్రామాల నుండి వచ్చిన పెద్దలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా పంచలింగాల్ మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్, కు వెంకటేశ్వర కిరణం స్టోర్,వెంకటేశం చేతుల మీదుగా వినాయకుని ఇస్తున్నట్టు ఉప సర్పంచ్ చంద్రశేఖర్ తెలిపారువి ఇంత మంచి కార్యక్రమాన్ని తలపెట్టిన పురం వెంకటేశం సేటు కుటుంబాన్ని దేవుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో దేవుడు ఆశీర్వదించాలని వివిధ గ్రామాల పెద్దలు కోరారువి నాయక చవితి పండుగ సందర్భంగా పార్వతి పరమేశ్వరులకుమారు డైన గణనాథుడు వేలాది భక్త జనాలతో భక్తిశ్రద్ధలతో పూజలు అందుకోవాలని వినాయకులను ఇవ్వడం జరిగింది ఆ గణనాథుడి దివ్య సన్నిధిలో వినాయక పండుగ శుభప్రదంగా జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు లు వేలాది భక్త జనం పైన సిరులు కురిపించాలని పురం వెంకటేష్ తెలిపారు

# గర్భిణీ స్త్రీలకు రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోటీన్ కిట్ల పంపిణీ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:**నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి నేడు శివంపేట, మండల కేంద్రంలో పలు గ్రామాలకు చెందిన 125 మంది, గర్భిణీ స్త్రీలకు రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోటీన్ కిట్లను అందజేశారు.గర్భిణీ స్త్రీలు, తల్లులు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు రాజన్న ఫౌండేషన్ తరపున నిరంతరం సహాయ కార్యక్రమాలునిర్వహిస్తున్నామని ఈసందర్భంగా తెలిపారు. శాసనసభాపతిపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన,శివ్వంపేట మండల కేంద్రంలో తెలంగాణ శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు, చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంనిర్వహించారు.శాసనసభాపతి పదవికి గౌరవం ఉండాలని, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నవ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులుపేర్కొన్నారు.తాతమధును,ఎమ్మెల్సీ పదవినుంచి భర్తరఫ్ చేయాలనిడిమాండ్ చేస్తూతాతమధు,కేటీఆర్,దిష్టిబొమ్మలను దహనంచేశారు.బొజ్జ తండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం అనంతరం శివ్వంపేట మండలం బొజ్జ తండా,గ్రామపంచాయతి లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డి పాల్గొని లబ్ధిదారుల కుటుంబ సభ్యులనుఅభినందించారు.ప్రజా సంక్షేమం, పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వలక్ష్యమనఈసందర్భగాతెలిపారు. ఈకార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు,అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.....

# స్పీకర్ పై తాతా మధు అవమానకర వ్యాఖ్యలు సరికాదు.

### ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోర్ బంజారా జాతీయ రత్న వార్డు గ్రహీత శరథ్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్

తల్లాడ మండలం రంగం బంజర్ గ్రామ నుండి నంగారభేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు గోర్ బంజారా జాతీయ రత్న వార్డు గ్రహీత శ్రీధర్మసోత్ దశరథ్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణా నాయక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దేశంలో కులవృక్ష తీవ్రస్థాయిలో పెరిగిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు లోపలికి ఎళనివద్దని ఎవరూ చెప్పారు మీకు ఆ స్పీకర్ గాడు నా పాయింటు లాగామని చెప్పాడా స్పీకర్ గాడు అని తన అహంకార మాటలతో అవమానకర వ్యాఖ్యలు చేయటం సరికాదని అన్నారు అవసరమైతే తాతా మధు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు





చేయాలని వారు అన్నారు. అదేవిధంగా ఎర్రవల్లి గ్రామ శివారులో దళితులు డబ్బు డప్పు కొట్టి ధర్నా చేసినందుకు మైళా పడిదని బిఆర్ సేనులు కెసిఆర్ ఫామ్ కు పసుపు నీళు చల్లుతూ శుభ్రం చేయటం చాలా బాధాకరం అన్నారు స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న ఇంకా ఈ తెలంగాణలో కులవిక్షం పోట్లేదని వారు అన్నారు దళిత ఓట్లతో 10 సంవత్సరాలు గెలిచిన కేసీఆర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అంటే అంత నీకు కుట్ర ఎందుకు అని వారు హెచ్చరించారు.

# వక్స్ భూములలో చెట్లు నరకడం పై పిర్యాదు....




**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 12:**వక్స్ బోర్డ్ భూములలో ఉన్న జామయిల్ చెట్లు నరకడం పై మసీద్ కమిటీ పోలీసులకు పిర్యాదు చేసింది. ఖమ్మం జిల్లా వేంసూర్ మండలంలో వక్స్ బోర్డు కింద సర్వే నెంబర్ 2022 లో 18.100 ఎకరాల పట్టా భూమి ప్రభుత్వ రికార్డు లలో నమోదు చేసి ఉంది. ఈ భూమిని స్థానిక మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఐదేండ్ల నుండి స్థానిక ముస్లింల సహాయం తో జామయిల్ చెట్ల పెంపకం చేస్తున్నారు. దీనిపై వచ్చే ఆదాయన్ని మసీద్ కమిటీ ఆధ్వర్యంలో పేద ముస్లింల కోసం మసీద్ అభివృద్ధి కోసం ఖర్చు పెట్టాలని నిర్ణయించారు. వక్స్ భూముల పై కన్నేసిన కొంతమంది అక్రమార్కులు శనివారం గుట్టు చెప్పుడుకాకుండా జామయిల్ చెట్లను నరికి తరలిస్తుండగా స్థానిక ముస్లింలు అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించారు. గతంలో కూడా వక్స్ భూములలో గ్రావెల్ తవ్వకాలు చేసేందుకు ప్రయత్నించారని ఇప్పుడు అందులో ఉన్న లక్షల రూపాయల విలువైన జామయిల్ చెట్లను నరకడానికి చూస్తున్నారని వేంసూర్ పోలీసులకు పిర్యాదు చేశారు.




# మండల అధ్యక్షులకు ప్రత్యేక విజ్ఞప్తి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :ప్రతిమండల అధ్యక్షులు తమ పరిధిలోని ప్రతి బి ఎల్ ఏ తో సమన్వయంచేసుకొని, సంబంధిత రెండు జాబితాలను బి ఎల్ ఏ ల నుంచి సేకరించి, హౌస్ విజిట్ ద్వారాపరిశీలించిన సమాచారం మరియు పూర్తి చేసిన లిస్టును సేకరించిసమర్పించ గలరు.బి ఎల్ ఏ ల నుంచి సమాచారం సేకరణ లిస్టువెరిఫికేషన్, మండల స్థాయిలో కన్సలిడేషన్, సమర్పణఈ ప్రక్రియను మండల అధ్యక్షులు, బాధ్యతగా పర్యవేక్షించి, ఒక్క అర్హత ఉన్న ఓటరు కూడా అనవసరంగా జాబితానుంచితొలగించబడకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

# శ్రీశనేశ్వర స్వామికి భక్తి శ్రద్ధలతో భాద్రపద మాస తిలతైల అభిషేక పూజలు... పరమశివునికి రుద్రాభిషేకాలు...




శ్రీ పరాభవ నామ సంవత్సరం భాద్రపద మాసం శుక్ల పక్షం పాడ్యమి విదియ శనివారం ఉత్తర హస్త నక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు వేద మంత్రోచ్ఛారణల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# సరస్వతి శిశుమందిర్ లు సంస్కార నిలయాలు... సరస్వతి శిశుమందిర్ లో 2రోజుల శిక్షణ ప్రారంభం....



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర పాఠశాలలో 12,13వ తేదీలలో రెండు రోజుల పాటు ఆధార భూత విషయాలు వివిధ విషయాల పైన పూర్వ పాలమూరు జిల్లాలోని 28 పాఠశాల నుండి విచ్చేసిన 250 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభమైనది.ఈకార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ కార్యవాహ పత్తికొండ రాము మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలు సంస్కార నిలయాలు అని విద్యార్థులలో చదువుతోపాటు సంస్కారాన్ని దేశభక్తిని దైవభక్తిని పరోపకారం లాంటి నైతిక విలువలను కుటుంబ విలువలను పెంపొందించాలన్నారు. విభాగ కార్యదర్శి ఎల్లప్ప మాట్లాడుతూ ఆధార భూత విషయాలైనా సంగీతము నైతిక శిక్షణ ఖేల్కుద్ శారీరక అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని, క్రమశిక్షణ విద్యార్థులను దేశానికి అందించాలని శిశు మందిర్ పాఠశాలల లక్ష్యాలను విద్యార్థులకు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు వాస రమేష్ బాబు, జిల్లా అధ్యక్షులు మిడిదొడ్డి శివశంకర్, ప్రతినిధులు కందూరు బాలరాజు,మిడిదొడ్డి నాగరాజు,కందాల రవీంద్రాచారి,కశీడె కృష్ణ మోహన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత

.రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ట తిరుపతి యాదవ్ సర్టిఫికెట్లను అందజేశారు.స్వర్గీయ శ్రీపాద రావు ఆశీస్సులు, మంత్రి శ్రీధర్ బాబు సౌజన్యంతో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ? సర్పంచ్ పుల్లేల భాగ్యలక్ష్మి కొమురయ్య అధ్యక్షతన అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో? రాజాపూర్‌లో మహిళలకు సర్టిఫికెట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్? స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు ఆశీస్సులతో పంపిణీ చేశారుమహిళా సాధికారత దిశగా ముందడుగు!తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సౌజన్యంతో.. అలీఫ్ సంస్థ వారి ఆధ్వర్యంలో రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో గత మే నెలలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ విజయవంతంగా ముగిసింది.?శుక్రవారం రాజాపూర్ సర్పంచ్ పుల్లేల భాగ్యలక్ష్మి కొమురయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో.. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తొట్ల తిరుపతి యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ:.....×మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి ఎదగాలి.ఈ సర్టిఫికెట్లతో భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. మంత్రి శ్రీధర్ బాబు చొరవతో త్వరలోనే మన ప్రాంతంలో మహిళల కోసం ప్రత్యేక ఇండస్ట్రియల్ కంపెనీలు రాబోతున్నాయి!×ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి వెంకటి వాడు మెంబర్స్ కాల్వ రజిత పుల్లెల సుజాత కన్నూరి శశి కుమార్ ఎండి ఆఫీస్ కాదాసి ఓదమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటేడి రవి కన్నూరి పర్వతాలు శ్రీనివాస్ తిరుపతి రోహిత్ తిరుపతి మల్లేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధు యాష్కీ నాయకత్వంలో AIPCకు కొత్త ఊపు..
# తెలంగాణలో మూడు కీలక MSME నియామకాలు

## ప్రొఫెషనల్స్‌ను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యం: శశాంక్ పసుపులేటి



హైదరాబాద్: ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (AIPC) నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మధు యాష్కీ గౌడ్కు తెలంగాణ AIPC MSME విభాగం హృదయపూర్వక అభినందనలు తెలిపింది. ఆయన రాజకీయ, పార్లమెంటరీ అనుభవం, ప్రొఫెషనల్స్‌పై ఉన్న అవగాహన AIPCకు కొత్త దిశను అందిస్తుందని ఆ విభాగ మీవీజు తెలంగాణ స్టేట్ హెడ్ శశాంక్ పసుపులేటి పేర్కొన్నారు.

“మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో పనిచేయడం మాకు గర్వంతో పాటు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. రాజకీయ నాయకత్వానికి ప్రొఫెషనల్స్ జ్ఞానం, అనుభవం తోడైతే క్షేత్రస్థాయి సమస్యలను ప్రభావవంతమైన విధాన చర్చలుగా మార్చవచ్చు. తెలంగాణలో మీవీజులు, పారిశ్రామికవేత్తలు, ప్రొఫెషనల్స్ గొంతును జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లడమే మా లక్ష్యం,” అని శశాంక్ తెలిపారు.

మేధో నాయకత్వ పరంపరే AIPC బలం

గతంలో శశి థరూర్, ప్రవీణ్ చక్రవర్తి వంటి ప్రముఖ మేధావులు AIPCకు నాయకత్వం అందించగా, ఇప్పుడు మధు యాష్కీ గౌడ్ రూపంలో మరో అనుభవజ్ఞుడైన మేధో నాయకత్వం లభించడం సంస్థకు మరింత బలమని శశాంక్ పేర్కొన్నారు.

“శశి థరూర్, ప్రవీణ్ చక్రవర్తి నుంచి ఇప్పుడు మధు యాష్కీ గౌడ్ వరకు కొనసాగుతున్న మేధో నాయకత్వ పరంపర ఆ విభాగ ప్రత్యేకత. ఈ నాయకత్వానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రొఫెషనల్స్ శక్తి తోడైతే ఆ విభాగ ప్రజా విధాన చర్చల్లో మరింత ప్రభావవంతమైన వేదికగా ఎదుగుతుంది,” అని ఆయన అన్నారు.

తెలంగాణలో మూడు కీలక నియామకాలు

తెలంగాణలో AIPC మీవీజును క్షేత్రస్థాయిలో పటిష్టం చేస్తూ మూడు కీలక నియామకాలు చేపట్టారు. AIPC మీవీజు నేషనల్ హెడ్ సుధాకర్ సుందరవేల్ ఆధ్వర్యంలో, AIPC తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డా. జిల్లెల ఆయితా రెడ్డి మార్గదర్శకత్వంలో, తెలంగాణ మీవీజు స్టేట్ హెడ్ శశాంక్ పసుపులేటి నాయకత్వం, సమన్వయంతో నియామకాలు చేపట్టారు.

హరి సుమన్ను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా MSME హెడ్‌గా, మాచ బ్రహ్మాండంను సిరిసిల్ల జిల్లా MSME హెడ్‌గా, భూక్య పిచ్చేశ్వరరావు నాయక్ను ఖమ్మం జిల్లా మీవీజు హెడ్‌గా నియమించారు.

ఈ సందర్భంగా AIPC తెలంగాణ మీవీజు డిప్యూటీ హెడ్ అబ్దుల్లా బక్రన్ కూడా పాల్గొని నూతన జిల్లా బాధ్యులకు అభినందనలు తెలిపారు. ఆయా జిల్లాల్లోని పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను రాష్ట్ర, జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

“పదవి హోదా మాత్రమే కాదు; పారిశ్రామికవేత్తల సమస్యలకు గొంతుకగా నిలిచే బాధ్యత. బ్యాంకు రుణాలు, చెల్లింపుల్లో జాప్యం, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, సాంకేతిక పరివర్తన, యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం వంటి అంశాలపై క్షేత్రస్థాయి నుంచి పనిచేస్తాం,” అని శశాంక్ తెలిపారు.

ప్రొఫెషనల్స్ ఏకతాటిపైకి రావాలి

దేశవ్యాప్తంగా ఉన్న డాక్టర్లు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఐటీ నిపుణులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, మీవీజు ప్రతినిధులు, ఇతర మేధావులు ఒకే తాటిపైకి రావడానికి AIPC ప్రధాన వేదికగా నిలవాలని శశాంక్ పిలుపునిచ్చారు.

“భారత్ ప్రపంచ అగ్రదేశాలతో పోటీపడుతున్న కీలక సమయంలో మన మేధోశక్తిని ఒకే దిశగా సమన్వయం చేయాలి. ప్రొఫెషనల్స్, ఇంటెలెక్చువల్స్ తమ జ్ఞానం, నైపుణ్యం, ఆవిష్కరణలతో ఏకతాటిపైకి వస్తే చైనా, జపాన్ వంటి దేశాలతో పోటీపడటమే కాకుండా వాటిని అధిగమించే సామర్థ్యం భారత్‌కు ఉంది. ఆ మేధోశక్తిని దేశ నిర్మాణంతో అనుసంధానించే బలమైన వేదికగా AIPCను తీర్చిదిద్దాలి,” అని శశాంక్ స్పష్టం చేశారు.

AIPC చైర్మన్ మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో, తుమ్మ కొండలో పోలీసుల అవగాహన సమావేశం

చిట్వేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మకొండ గ్రామంలో చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కుమార్ తన సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి వినియోగం, అమ్మకం, రవాణా, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ కార్యకలాపాలపై గ్రామస్తులకు అవగాహన

# బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

## పూరి జగన్నాథ ఆలయ నమూనా ప్రత్యేక ఆకర్షణ..
## అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు:
## అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి

రంగారెడ్డి రాబోయే వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తులను ఆకట్టుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయం నమూనాను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఆలయ నమూనా నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు నిరంజన్ రెడ్డి వెల్లడించారు. ఉఊఓఅ, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఉత్సవ సమితి వాలంటీర్లను కూడా అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. భక్తులు ప్రశాంతంగా గణనాథుడిని దర్శించుకుని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాల్లో పాల్గొనేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు అన్ని కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహించేందుకు అధికారులతో కలిసి ప్రణాళిక రూపొందించినట్లు నిరంజన్ రెడ్డి తెలిపారు.

## గణేష్ ఉత్సవాలపై ‘హోంమంత్రి అనిత’ కీలక ఆదేశాలు

అమరావతి ఏపీలోని అన్ని జిల్లాల ఎస్పీలతో హోంమంత్రి అనిత టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ, అనుమతుల జారీపై ఎస్పీలతో సుదీర్ఘంగా చర్చ జరిపారు. గణేష్ ఉత్సవాల అనుమతుల కోసం అమలు చేస్తున్న ‘సింగిల్ విండో విధానం’పై ఉత్సవ కమిటీలకు అవగాహన కల్పించాలని అన్నారు. గణేష్ మండపాలు, ఊరేగింపుల నిబంధనలపై ఉత్సవ కమిటీలు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా ఎస్పీలకు హోంమంత్రి అనిత స్పష్టం చేసారు.

# తుమ్మ కొండలో పోలీసుల అవగాహన సమావేశం



చిట్వేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మకొండ గ్రామంలో చిట్వేలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కుమార్ తన సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి వినియోగం, అమ్మకం, రవాణా, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ కార్యకలాపాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రహదారి నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని పోలీసులు కోరారు. గ్రామంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. పోలీసులకు సమాచారం అందించిన వారి పేర్లు రహస్యంగా ఉంచుతామని ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు.

# వినాయక విగ్రహాల సందడే సందడి.

## శోభాయమానంగా రూపుదిద్దుకుంటున్న వినాయక విగ్రహాలు.
## గణనాథుల తయారీలో కళాకారులు నిమగ్నం



హ్వాళగుంద, మండల కేంద్రంలో అన్ని విఘ్నాలు తొలగించి,దేవతలతో మొదట కొలబడుతూ...కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా నిర్వహించే వినాయక చవితి వేడుకలకు ఇప్పటికే పూర్తిస్థాయిలో వినాయక విగ్రహాలు శోభాయమానంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఈ నెల 14 నుండి గణేష్ ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుమారు ఆరు నెలల నుండి ముందుగానే గణపతుల తయారీలో కళాకారులు నిమగ్నమయ్యారు. మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయం వద్ద గణనాథుని ప్రతిమలను వివిధ రూపాల్లో సుందరంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా చుట్టూ పక్కల గ్రామాల వివిధ సంఘాలవారు,గణపతి మంటపాల నిర్వాహకులు విగ్రహాలను కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విగ్రహాల ధరలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి విగ్రహాలను ప్రోత్సహిస్తున్నప్పటికి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహానికి మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉంది

లాభాలు ఆశించిన స్థాయిలో లేవు. గతంలో పోలిస్తే గణనాథుల విక్రయంలో ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదు. అన్ని ధరలు పెరగడంతో తయారీ చాలా కష్టంగా మారింది. దాదాపు 10 మంది విగ్రహాల తయారీ పనులు చేయడం జరుగుతుందన్నారు. మరియు రూ. 100 నుంచి రూ. 25 వేల వరకు విగ్రహాలు ఉన్నాయి.

# పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిది

హుజూరాబాద్ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని, పండుగ భక్తికి ప్రతీక కావాలి కానీ పర్యావరణానికి భారంగా మారకూడదని, ప్రకృతిని కాపాడటం కూడా భక్తిలో ఒక భాగమని ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసల ప్రభావతిరెడ్డి కోరారు. సోమవారం నుంచి గణపతి నవరాత్రోత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా ప్రభావతిరెడ్డి మాట్లాడుతూ... వినాయక చవితి ఉత్సవాలను అందరూ పర్యావరణ హితంగా జరుపుకోవాలని, వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడే కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని అన్నారు. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదని ఈ విషయాన్ని యువత అర్థం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు కలిగే పద్ధతులను పక్కనపెట్టి పర్యావరణ హితమైన మట్టి గణపతులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మన పనుల వల్ల ఎదుటి వారికి, భవిష్యత్తు తరాలకు కష్టం రాకూడదని, పండుగల పరమార్థమూ ఇదేనన్నారు. మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కృషిచేస్తున్నాయి.

మంచి పనులకు కొన్ని ఇబ్బందులు తప్పవు. ఆచరిస్తే కష్టం కాదన్నారు. మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడుకుందామని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం అందించిన వారమవుతామని అన్నారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రభావతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మనసును, శరీరాన్ని ఏకం చేసేదే యోగ:

కమాన్ పూర్ మనసును, శరీరాన్ని ఏకం చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేదే యోగ అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం జీఎం కార్యాలయంలో శ్రీ పరివార్ యోగా వారి ఆధ్వర్యంలో యోగా గురుజి రఘు సింగ్ బాపూజీ యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందికి యోగాసనాలు, వాటి ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చన్నారు. ఒత్తిడిని తగ్గించడంతో పాటు ఏకాగ్రత, శారీరక దృఢత్వం పెంపొందించడంలో యోగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియంలు యం. రామ్మోహన్, బండి సత్యనారాయణ, విభాగధిపతులు బి. సుదర్శనం, సి. జె. సురేఖ, కె. ఐలయ్య, అఫ్సర్ పాషా, ఆర్. రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, మాజీ అధికారి ఇ. లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అద్దె కట్టలేదని అవమానం..
# దంపతుల ఆత్మహత్య

హనుమకొండలో దారుణ ఘటన చోటుచేసుకుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో అన్నదానం చేసిన కేదారి, పుష్పలత దంపతులు అద్దె కట్టలేక, యజమాని అవమానాలతో ఆత్మహత్య చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల హోటల్కు తాళం వేసి, తీవ్రంగా దూషించడంతో దంపతులు పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. భర్త కేదారి అక్కడికక్కడే మృతి చెందగా.. భార్య పుష్పలత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. మృతుల కుమారుడి ఫిర్యాదుతో పోలీసులు షాపు యజమాని, అతని కుమారుడిపై కేసు నమోదు చేశారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com